

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 291 | ఎడిటర్ : బరిగెల శివ | గురువారం 18, సెప్టెంబర్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


# ఆత్మగౌరవం.. ఆకలి చావులు!







డాక్టర్ బరిగెల శివ
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

ఎవరి ఆత్మగౌరవం ఎవరికీ ఉపయోగకరంగా ఉంది

విమోచన దినం నేటికీ వీరప్రతాపం చూపిస్తుంది

తెలంగాణ ఆత్మగౌరవం ఎవరికి తాకట్టు పెట్టబడుతుంది

తెలంగాణ థాయిలాలు దొబ్బి తింటున్న నాయకులకు కండ్లు నెత్తికెక్కాయి

పనిచేయ చేతకాదు పెద్దపోకిల్ల మాటలకు ఏమాత్రం తక్కువ లేదు

అమరవీరుల ఆత్మగౌరవ ప్రాణత్యాగాలే ముమ్మాటికి గొప్పవి

ప్రాణాలర్పించినోళ్ల కన్నా పదవులు అనుభవిస్తున్న వాళ్ళు గొప్పోళ్ళా

జూటా మాటలతో కాలం గడుపుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

ప్రజల మీద రుబాబుగా మాట్లాడుతున్న నాయకులు మూల్యం చెల్లించుకుంటారు

పనిగట్టుకుని తిడుతుండడం ఆత్మగౌరవంగా పెట్టుకుంటున్న నాయకులు : డాక్టర్ బరిగెల శివ

**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

అబద్దాలతో రాజ్యమేలటోళ్లు ఆత్మగౌరవ సామ్రాజ్యాన్ని స్థాపిస్తున్నామని ప్రలోభాలు పెడుతూ పరిపాలిస్తుండడం అంచనాలకు మించిన మోసమని డాక్టర్ బరిగెల శివ విమర్శించారు.తెలంగాణ విమోచన దినం నేటికీ తెలంగాణ వాదుల పైన తీవ్రమైన ప్రతాపాన్ని చూపిస్తుందని దానిని పాలకులే స్వాగతిస్తున్నట్లుగా కండ్లకద్దినట్టు కనిపిస్తుందన్నారు. 2024 జూన్ 2 తర్వాత తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వారిగా విభజన చట్టంలోని అంశాలన్నీ పూర్తిగా పరిష్కారంకావాల్సి ఉంటుండగా నీటి సమస్య నిలువుటద్దంలో నిలిచిపోయి పెను సమస్యలను తెచ్చి పెడుతుండగా....ఉమ్మడి రాజధానిగా ఉన్నటువంటి హైదరాబాద్ ప్రాంతం నేటికీ రెండు రాష్ట్రాలు పంచుకుంటున్నాయన్నారు. వ్యాపారాలలో ఐటి రంగాలలో రియల్ ఎస్టేట్ రంగాన్ని ఉమ్మడి రాష్ట్రంల కొనసాగించడం కూడా ఆత్మగౌరవంలో భాగమేనా అంటూ సూటిగా నిలదీశారు.తెలంగాణ విమోచన దినాన్ని తెలంగాణ ప్రజా పాలన ఆవిర్భావ దినోత్సవంగా అభివర్ణించుకోవడాన్ని తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి ఏ మాత్రం సంబంధం ఉండదని పేర్కొన్నారు.ప్రజల విశ్వాసానికి ప్రజల సంక్షేమానికి అనుకూలంగా,అణువుగా పనిచేయాల్సిన ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబించడంలో ఆరితేరిపోతున్నార న్నారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 119 మంది శాసనసభ్యులు అంగరక్షకులు లేకుండా గంటపాటు ఒంటరిగా ఎరువుల కేంద్రాలను పర్యవేక్షిస్తే ఏ నాయకుని ఆత్మగౌరవం ఎంత గొప్పదో వెంటనే తెలిసిపోతుందన్నారు.వికలాంగులను 100 శాతం మోసగించిన తెలంగాణ ప్రభుత్వం ఆత్మగౌరవం అని మాట్లాడుతుండడం విడ్డూరంగా ఉందన్నారు.ఏ ప్రభుత్వమైనా ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో

- మిగతా 2లో..



## అందరికీ కృతజ్ఞతలు ప్రధాని మోదీ

దేశ విదేశాల నుంచి ప్రధాని మోదీకి వెల్లువెత్తిన జన్మదిన శుభాకాంక్షలు

మోదీ జన్మదినోత్సవాన్నిపురస్కరించుకుని దేశ వ్యాప్తంగా సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహణ

జనశక్తికి కృతజ్ఞతలు అంటూ ప్రధాని మోదీ ట్వీట్

3

## ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా అమరవీరులకు నివాళులు



ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి



**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గన్ పార్కులోని తెలంగాణ అమరవీరుల స్మారక స్థూపం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళులు అర్పించారు. ముఖ్యమంత్రితో పాటు ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి, పలువురు ప్రజా ప్రతినిధులు, కార్పొరేషన్ చైర్మన్లు, పార్టీ నాయకులు, అధికారులు కూడా అమరవీరులకు నివాళులు సమర్పించారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ తెలంగాణను సాధించేందుకు త్యాగం చేసిన అమరవీరుల ఆత్మత్యాగం ఎప్పటికీ చిరస్మరణీయమని, ప్రజా పాలనలో అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పథకాలు అమరవీరుల కలల తెలంగాణ సాధనలో భాగమని పేర్కొన్నారు. గన్ పార్క్ ప్రాంగణం ఈ సందర్భంగా ఘనత వహించింది. పలువురు విద్యార్థులు, సంఘ ప్రతినిధులు కూడా స్మారక స్థూపానికి హాజరై నివాళులు అర్పించారు.



6

## నూతన విద్యా విధానం రూపకల్పన పై సీ.ఎం ఏ.రేవంత్ రెడ్డి సమీక్ష

## సద్దుల బతుకమ్మకు, దసరా ఉత్సవాలకు విస్తృత ఏర్పాట్లు చేయండి

రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖామాత్యులు కొండ సురేఖ

గ్రేటర్ వరంగల్ నగర మేయర్, జిల్లా కలెక్టర్, సి.పి, లతో కలసి

సంబంధిత అధికారులతో ఏర్పాట్ల పై సమీక్షించిన మంత్రి




3

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

# ఆత్మగౌరవం.. ఆకలి చావులు !

మొదటి పేజీ తరువాయి

60 శాతం దాటదని అలాంటప్పుడు నిధుల సేకరణ కష్టంగా ఉన్న తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం లెక్కలేనన్ని హామీలు ఇచ్చి ప్రజల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసిందన్నారు.చాలామంది నాయకులు ప్రజాప్రతినిధులు జూటా మాటలతో పూటలు గడుపుతున్నారే తప్ప ప్రజలకు అనుకూలమైన సహాయం చేసి ఆదుకుందామన్న ఆలోచన లేదన్నారు.పనిచేయ చాతకాదు కానీ పెద్దపోకీళ్ళ మాటలు ఎందుకు అంటూ నాయకులకు చివాట్లు పెట్టారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో ఎవరిపై ఎవరు ఎప్పుడు విమర్శలు గుప్పిస్తున్నారో ఏం తెలియడం లేదన్నారు.విద్యార్థుల ఉసురు పోసుకుంటున్నారు తస్మాత్ జాగ్రత్త అంటూ హెచ్చరించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 22 నెలలు ఇంచుమించు గడుస్తుండగా విద్యార్థులకు నిరుద్యోగులకు చేసిన మేలేందో ఆధారాలతో వివరించాలన్నారు.గ్రూప్ 1 స్థాయి లాంటి ఉద్యోగాలను అంగట్లో సరుకుల్లా,గంపల్లో గుడాల్లాగా అమ్మకానికి పెట్టుకున్నారని తెలంగాణ మేధావులు చివాట్లు పెడుతున్నప్పటికి నాయకులకు ఎందుకు సిగ్గు రావడం లేదన్నారు.నాయకుల ఆత్మగౌరవ అభివృద్ధి ఎరువుల కేంద్రాల కాడ తేల్చుకొండంటూ సవాల్ విసిరారు.తెలంగాణ థాయిలాలను దొబ్బి తింటున్న ప్రజా ప్రతినిధులు కండ్లు నెత్తికెక్కి ప్రజలపై తెలంగాణ సమాజంపై అక్కసును వెలగక్కుతున్నాం న్నారు.అహంకారం నెత్తికెక్కితే ఎట్లా దింపాలో తెలంగాణ ప్రజలకు బాగా తెలుసన్నారు.దేశం కోసమే బతుకుతున్నానంటూ ఒక నేత మాట్లాడుతుండగా అభివృద్ధి కోసమే పాటుపడుతున్నాను అంటూ ఇంకో నాయకుని ఉభలాటం వాగ్దానాలతో కూడిన ఉత్తమాటల్లా ఉన్నాయన్నారు.కాంగ్రెస్ నాయకుల్లారా ప్రజలు మిమ్మల్ని ఎలా చీదరించుకుంటున్నారో చూస్తూ కూడా తిరుగుబాటు మాటలు మాట్లాడడం తగదన్నారు.ఒక మంత్రి ఒక ప్రధాన ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ పాలనను విమర్శిస్తుండగా కండ్లు ఎందుకు కనిపించడం లేదన్నారు.మైకులు దొరికితే నోటికి వచ్చింది వాగడం కాదు ఒళ్ళు వంచి పనిచేసి ప్రజల రుణం తీర్చుకోండి అంటూ చివాట్లు పెట్టారు.గత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీశాడంటూ నేటి కాంగ్రెస్ పాలకులు తెలంగాణ ఆత్మగౌరవాన్ని కాపాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి పనిచేస్తున్నామంటూ గొప్పలు చెప్పుకుంటున్నారు తప్ప నాడు స్వతంత్రంగా ప్రజలకు జరిగిన మేలు నేడు ఎందుకు జరగలేకపోతుందన్నారు.రైతుల ఆత్మహత్యలు పెరిగిపోతూ విద్యార్థుల ఆత్మహత్యలు పెరిగిపోతూ నిరుద్యోగులు మధ్యంతరంగా ప్రాణాలు చాలిస్తూ పేద ప్రజలకు చేసుకోవడానికి పని లేక ఆకలికి అన్నం దొరకక అల్లాడుతూ ప్రాణాలు తీసుకోవడం తెలంగాణ ఆత్మగౌరవమా అంటూ నిలతీశారు.ఆత్మగౌరవంతో బతికే జర్నలిస్టుల ఉసురు పోసుకుంటున్నారు తస్మాత్ జాగ్రత్త అంటూ హెచ్చరించారు.దేశంలో అక్రమ దాడులు చేస్తున్న సిబిఐ ఈడి, ఐటి,సిఐడి లాంటి దేశ సంస్థలపై ఏఐసిసి కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ విపరీతమైన వ్యతిరేక పోరాటం చేస్తుంటే తెలంగాణలో కాళేశ్వరం ప్రాజెక్టు అక్రమాలంటూ, అవినీతి జరిగిందంటూ పాలనలో మధ్యస్థంగా కాంగ్రెస్ ప్రభుత్వం సిబిఐకి అప్పగించి ఆత్మగౌరవాన్ని తెరపైకి తీసుకువచ్చిందన్నారు.ఏ నియోజకవర్గంలో చూసిన లెక్కలేనని , , దందాలు పోలీస్ స్టేషన్లలో విపరీతమైన అక్రమ కేసులు అణిచివేతలు దాడులు మతకల్లోలాలు అన్ని ఆత్మగౌరంలో భాగమేనా అంటూ ప్రశ్నించారు.చేతనైతే ప్రజలకు సేవ చేయండి గానీ ఆత్మగౌరవంతో బ్రతికే వాళ్ళను నిందిస్తే సహించే ప్రసక్తే లేదన్నారు.పదవులు ఎవరికి శాశ్వతం కాదని ప్రజాసేవే పర్మినెంట్ గా నిలిచిపోతుందని సంగతిని ప్రజాప్రతినిధులు తప్పకుండా గుర్తుంచుకోవాలన్నారు. తెలంగాణ ఖజానాను రాబందుల పిక్కతింటూ ఖర్చు చేస్తున్నారు జాగ్రత్త అంటూ హెచ్చరించారు.భూ వ్యాపారదారులు నీతులు వల్లిస్తూ మాట్లాడుతుండడం భలే గమ్మదిగా ఉందన్నారు.ప్రజల మధ్యలో ఉంటూ ప్రజాసేవ చేస్తున్నారా ప్రజా సొమ్మును దోచుకుంటున్నారా ఆత్మ పరీక్ష చేసుకోండి అంటూ సవాల్ విసిరారు.ప్రజా ఆగ్రహం పతాక స్థాయికి చేరిపోతుంది ముందుగా దాన్ని పసిగడ్డ అంటూ హెచ్చరించారు.డిసెంబర్ 3న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసిన ప్రకటన ఏమిటి తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం నడుస్తున్న పాలనేమిటో తెలంగాణ ప్రభుత్వ ప్రజా ప్రతినిధులు ఆత్మ సాక్షిగా ప్రజలకు తెలిపాల్సిన అవసరం ఉందన్నారు.నిరుద్యోగులను ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యమని విద్యాసంస్థలను బలోపేతం చేయడమే ప్రభుత్వ ఆత్మగౌరమని అన్ని విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న రెగ్యులర్ పార్ట్ టైం అధ్యాపకుల జీవితాలను అభివృద్ధి పరుస్తామంటూ పదేపదే హామీలు ఇచ్చి వాటిని పతాక స్థాయిలో తోక్కేసి ఆత్మగౌరవం పేరును అంచలంచలుగా ప్రచారం చేస్తూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తిప్పుతున్నారన్నారు.యువతతో పెట్టుకుంటే ఏం జరుగుతుందో నేపాల్ లాంటి దేశంలో జరిగిన సంఘటనలను చూశారుగా అంటూ గుర్తుచేశారు.ఎన్నెన్ని తాయిలాలకు ఒక్కొక్క గ్రూప్ వన్ పోస్టును అమ్ముకున్నారో తెలంగాణ సమాజానికి తెలపండి అంటూ సవాల్ విసిరారు.కోటి మంది మహిళలను కోటీశ్వరులను ఎప్పుడు చేస్తారో తెలంగాణ మహిళా సమాజం గుర్తుచేస్తుండడమే కాకుండా ఆతృతంగా ఎదురుచూస్తున్నారన్నారు కోటి మంది మహిళలను నమ్మించి మోసం చేయడం ఆత్మగౌరవ పాలనలో భాగమేనా అని ప్రశ్నించారు.పన్నుల రూపంలో ప్రజలను పీక్కుతింటూ ప్రజాపాలన అంటున్నారు ఏమైనా అర్థం ఉందా అంటూ అడిగారు. దేశానికి అంటుకున్న దరిద్రాన్ని రాష్ట్రానికి అంటి పెడుతున్నారు ఇదేం పాలనో అర్థం కావడం లేదన్నారు.ప్రజలు అధికారం ఇచ్చింది ప్రజలకు మేలు చేయడానికి గాని ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబించడానికి కాదన్నారు.రాష్ట్రం నలుమూలల అధిక సంఖ్యలో పెరిగిపోతున్న ఆకలి చావులను నియంత్రించండి అంటూ సూటిగా అడిగారు.ఆత్మగౌరవం పేరుమీద అణచివేత రాక్షస రాజ్యాన్ని తలపిస్తుందన్నారు.ప్రజాసేవకు పనికిరానోల్లే పనికిమాలిన మాటలు మాట్లాడుతున్నారని పతాక స్థాయిలో విమర్శించారు.ప్రజలకు భరించడం తెలుసు బొంద పెట్టడం కూడా తెలుసన్నారు.అబద్ధాలను అభివృద్ధిగా ప్రచారాలు చేసుకుంటున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మొండి వైఖరి ఇకనైనా మారాలన్నారు.లెక్కలేనన్ని హామీలిచ్చి చేతులెత్తేయడం ప్రజలు గమనిస్తున్నారన్నారు.మంచి ఏదో చెడేదో నాయకుల కన్నా ప్రజాప్రతినిధుల కన్నా ప్రజలకే ఎక్కువగా తెలుసన్నారు.దేశంలో అందరి గొప్పతనం కన్నా అందరి ఆత్మగౌరవం కన్నా ప్రజల ఆత్మగౌరవం చాలా గొప్పదనం 10 కాలాలపాటు నిలిచిపోయేలా పరిపాలించి ఆత్మ గౌరవాన్ని నిలబెట్టు కొండని సూచించారు.ఓట్ల రాజకీయాలను మాని ప్రజా ప్రయోజనాల కోసం పాటుపడండని సూచించారు.

## పెరమన వద్ద రోడ్డు ప్రమాదం
# దిగ్భ్రాంతికరం: పవన్ కల్యాణ్

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో పెరమన వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై జనసేన అధినేత పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రాంగ్ రూట్‌లో ప్రయాణిస్తున్న టిప్పర్ లారీ ఎదురుగా వస్తున్న కారును ఢీకొట్టడంతో ఏడుగురు అక్కడికక్కడే మృతిచెందడం తనను తీవ్రంగా కలచివేసిందని అన్నారు. మృతుల్లో ఒక చిన్నారి కూడా ఉండటం అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనపై ఆయన బుధవారం ఓ ప్రకటన ద్వారా స్పందించారు. ప్రమాదానికి గల కారణాలను అధికారులు తనకు వివరించారని తెలిపారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. రాష్ట్రంలో ఇసుక, కంకర రవాణా చేసే వాహనాల వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని పవన్ కల్యాణ్ ఆందోళన వ్యక్తం చేశారు. “ఇసుక, కంకర తరలించే వాహనాలు మితిమీరిన వేగంతో, రాంగ్ రూట్లలో వెళుతున్నాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇలాంటి వాహనాలపై అధికారులు కఠినంగా వ్యవహరించాలి” అని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలవాలని ఆయన సూచించారు.

# ఫీజులు చెల్లించని ప్రభుత్వం




**పిడిఎస్యు ఉమ్మడి వరంగల్ ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

కాకతీయ యూనివర్సిటీ మొదటి గెట్ ముద్దు ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17న విద్రోహం దినంగా జరపడం జరిగింది. ఈ సందర్భంగా ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్ మాట్లాడుతూ 1948 సెప్టెంబర్ 17ను కొందరు విలీనం విమోచన పేర్లతో పిలుస్తూ చరిత్రను వక్రీకరిస్తున్నారని నిజంగా ఆ రోజు తెలంగాణలో జరిగింది విద్రోహమే అని అన్నారు నిజాం రాజరికనికి జాగిర్దారులకి వ్యతిరేకంగా ప్రజలు కమ్యూనిస్టులతో కలిసి పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించి నిజాం సైన్యాన్ని జమీందారులను జాగిదారులను తరిమి కొట్టి 3 వేల గ్రామాలను స్వతంత్ర గ్రామాలుగా ప్రకటించి కమ్యూనిస్టులతో కలిసి 10 లక్షల ఎకరాల్లో ఎర్రజెండాలు పాతి ప్రజలు కమ్యూనిస్టులు విరోచిత పోరాటం చూసి ఇంకా తట్టుకోలేక నెహ్రూ, పటేల్ దగ్గర నిజాం మోకరిల్లి వాళ్లతో ఒప్పందం కుదుర్చుకొని తెలంగాణలో యూనియన్ సైన్యం రజాకార్ల సైన్యంతో కలిసి గ్రామాల మీద పడి నాలుగు వేల మందిని కాల్చి చంపి మహిళను వివస్త్రాలను చేసి అత్యాచారం చేసి ప్రజల చేతిలో ఉన్న పది లక్షల ఎకరాల భూమిని తిరిగి భూస్వాములకు అప్పజెప్పిన రోజును విద్రోహ దినంగా చూడాలన్నారు ఇవాళ కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను మొత్తం కూడా బడా కార్పొరేట్లకు అప్పచెప్పుతూ దేశ సంపద మొత్తం కూడా దోచిపెడుతున్న స్థితి ఉందన్నారు. ఇవాళ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యారంగాన్ని మొత్తం కూడా నిర్వీర్యం చేసే దిశగా అడుగులు వేస్తుందని 8600 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయకుండా విద్యార్థి జీవితాలతో చెలగాటమాడుతున్నారన్నారు. తక్షణమే స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ ని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నాలుగు ప్రైవేటు యూనివర్సిటీలకు అనుమతులు ఇవ్వడన్ని ఖండిస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా కోశాధికారి సమాజి పవన్, సభ్యుల రాజేష్, గణేష్, యూనివర్సిటీ నాయకులు వైష్ణవి, నందిని,రాజేష్, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.



## మహిళలు ఆరోగ్యంగా ఉన్నప్పుడు ఆ కుటుంబం మొత్తం ఆరోగ్యంగా ఆనందంగా ఉంటుందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య





**జై భీమ్ న్యూస్ హన్మకొండ**

స్వస్థనారి సశక్తి పరివార్ అభియాన్ లో భాగంగా ఈరోజు హనుమకొండ జిల్లాలోని లష్కర్ సింగారం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమమునకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్పెషలిస్టు వైద్య నిపుణులు,గైనకాలజిస్టులు, పిల్లల వైద్యనీపుణులు, ఫిజీషియన్లు,ఈఎన్టీ, దంత, ఇతర స్పెషలిస్ట్ వైద్యులచే ఏర్పాటుచేసిన ఈ వైద్య శిబిరములను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని, వైద్యులు వైద్య సిబ్బంది ఆరోగ్యపరంగా అందించే సలహాలను పాటించాలని, ఆరోగ్యకరమైన జీవన శైలి ద్వారా బిపి, షుగర్ రాకుండా నివారించవచ్చు అన్నారు. ముఖ్యంగా మహిళలు క్యాన్సర్ పట్ల అవగాహన కలిగి ఉండాలని, అన్నారు. గౌరవ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జాతీయ స్థాయిలో ఈ కార్యక్రమంను వర్చువల్‌గా ప్రారంభించి, సందేశం అందించిన తర్వాత డాక్టర్ కడియం కావ్య మెగా వైద్య శిబిరమును ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ తో కలిసి చికిత్స నిమిత్తం వచ్చినటువంటి మహిళలతో మాట్లాడి వారి యొక్క ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డాక్టర్లు మరియు ఆరోగ్య సిబ్బందితో మాట్లాడుతూ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలతో పాటు వారికి సరి అయినటువంటి ఫాలో అప్ సేవలు అందించాలన్నారు. టీ.బీ ముక్త్ అభియాన్ లో భాగంగా దాతలు అందించిన పోషకాహార కిట్ లను టీ.బీ వ్యాధిగ్రస్తులకు అందించారు. జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ప్రత్యేక వైద్య శిబిరములు అలాగే అక్కడ అందిస్తున్నటువంటి సేవలు గురించి ఏ.ఎన్.ఎం.లు, ఆశలు తమ పరిధిలోని మహిళలకు తెలియజేసి శిబిరములకు హాజరయ్యేలా చూడాలన్నారు. స్వయం సహాయక సంఘాల సభ్యుల ద్వారా మహిళలను ఈ శిబిరములకు హాజరయ్యేలా చూడాలన్నారు .అలాగే పోషణ మాసంలో భాగంగా మహిళలకు న్యూట్రిషన్‌కు సంబంధించిన అవగాహన కలిగించాలన్నారు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అప్పయ్య గారు మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ఆరోగ్య కేంద్రాలలో, సిహెచ్సి పరకాలలో రోజుకు 10 చొప్పున మొత్తం 120 ప్రత్యేక వైద్య శిబిరంలు నిర్వహిస్తున్నామని, టీచింగ్ ఆసుపత్రులు వైద్యవిధాన పరిషత్, వైద్యులతో పాటు, ఇండియన్ మెడికల్ అసోసియేషన్, పాగ్సి వైద్యులు, ప్రతిమ రిలీఫ్ వైద్య కళాశాల డాక్టర్లు సేవలందిస్తున్నారని, ఈరోజు 10 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యశిబిరములు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీఎంహెచ్వో డాక్టర్ టి. మదన్మోహన్రావు, డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ డాక్టర్ విజయకుమార్, ఐ.ఎం.ఏ నుండి డాక్టర్ అజిత్ మహమ్మద్ డాక్టర్ సుదీప్, గైనకాలజిస్టులు డాక్టర్ ప్రశాంత డాక్టర్ హారిక, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ హిమబిందు, డాక్టర్ ఇత్తదర్ అహ్మద్, వైద్యులు డాక్టర్ సనత్ చందర్, డాక్టర్ భానుచందర్ డాక్టర్ హైదర్ ,డెమో అశోక్ రెడ్డి, ఎన్.హెచ్.ఎం. డి. పి, ఎం. రుక్ముద్దీన్ ప్రవీణ్,మాధవరెడ్డి,శ్రీనివాస్ ,బాబుసూపర్వైజర్లు మరియా థామస్, ఏఎన్ఎంలు ఆశాలు పాల్గొన్నారు.

## జాటోత్ చైతన్య నాయక్ రెండవ వర్ధంతి సందర్భంగా పిల్లలకు స్టేషనరీ, పండ్లు పంపిణీ

**జై భీమ్ న్యూస్ వరంగల్**





పర్వతగిరి మండలం జమాల్ పురం గ్రామంలోని ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల లోని 100 మంధి విద్యార్థులకు పాఠశాల ప్రిన్సిపాల్ సిబ్బందితో కలిసి నోటుబుక్కులు, పెన్నులు, పండ్లు పంపిణీ చేసిన శ్రీనివాస్ నాయక్ సుమిత్ర దంపతులు. తమ కుమారుడు జాటోత్ చైతన్య నాయక్ తమ నుండి దూరమై రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వారి జ్ఞాపకార్థం ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాల విద్యార్థులకు పెన్నులు నోటుబుక్కులు, పండ్లు పంపిణీ చేసి వారిలో తమ కుమారుడి స్వరూపాన్ని చూసుకొని కుమారుడితో ఉన్న జ్ఞాపకాలను మరవకుండా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నా జాటోత్ శ్రీనివాస్ నాయక్ సుమిత్ర. ఈ కార్యక్రమంలో ఎస్టీ.సెల్ అధ్యక్షులు భాను భాస్కర్ నాయక్,జున్ను కనుకయ్య, శ్రీనివాస్, ఎల్లా గౌడ్,మాజీ ఎంపీటీసీ మహమద్ అలీ, కొమ్ము రమేష్, ఎస్ కె అక్బర్ పాషా, లచ్చు నాయక్,పంతు నాయక్ ,వాగ్య నాయక్, పూస వెంకన్న, పాఠశాల ఉపాధ్యాయులు, కాంగ్రెస్ నాయకులు గ్రామ పార్టీ అధ్యక్షులు తధితరులు పాల్గొన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
Jai Bheem TV
సామాన్యుడి ఆయుధంగా



# రేవంత్ రెడ్డికి యువతతో పెట్టుకుంటే ఏం అవుద్దో తెలియడం లేదు.. ఆయన పతనం తప్పదు

జై భీమ్ న్యూస్ హైదరాబాద్.



గ్రూప్ వన్ పరీక్షల్లో జరిగిన అవకతవకలను రాష్ట్ర హైకోర్టు గుర్తించింది అని చేప్పారు. రూ.3 కోట్లకు గ్రూప్ 1 ఉద్యోగాలు అమ్ముకున్నారని అభ్యర్థులే చెప్తున్నారు. ఇంత దారుణమైన పరిస్థితి, అరాచకాలు, అవినీతి గ్రూప్1 పరీక్షల్లో జరిగితే బీజేపీ ఎందుకు మౌనంగా ఉన్నది. హైదరాబాద్ నగరంలో ఇద్దరు ఆడబిడ్డలు హత్యకు గురైతే ప్రభుత్వం నుంచి కనీసం స్పందన లేదు అని విమర్శించారు. ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ఆడబిడ్డల ప్రాణాలు అంత చులకన అయిపోయాయి. హైదరాబాద్ నగరంలో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయి అని చిట్ చాట్‌లో కే.టీ.ఆర్ పేర్కొన్నారు.

# శివాల మర్రిని సందర్శించిన స్థల యజమానులు



ఐనవోలు : (జై భీమ్ న్యూస్)

ఐనవోలు మండల కేంద్రంలో శివాలమర్రి చెట్టు దాదాపు శతాబ్ద కాలం చరిత్ర కలిగి,ఐనవోలు దేవాలయ పరిసరాలకు ఒక ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. శివాల మర్రి దగ్గర ఉన్న స్థల యజమానులు ఈ సందర్భంగా నకరకంటి రవీందర్ గౌడ్,నకరకంటి మోహన్ గౌడ్,నకరకంటి శ్రీనివాస్ గౌడ్ లు పరిశీలించారు. ఐనవోలు మల్లిఖార్జున దేవాలయ సమీపంలోని దాదాపు 100 ఏండ్ల చరిత్ర కలిగిన శివాలమర్రి చెట్టు గత రెండు మూడు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాల కారణంగా నేల ఓరిగిపోవడంతో చెట్టు వేర్లు బయటపడిపోయాయి. ఈ కార్యక్రమంలో తండ వెంకన్న,తీగల రాజేందర్ పాల్గొన్నారు.

# పాత్ ఫైండర్ ఐనవోలు విద్యార్థి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక

ఐనవోలు : (జై భీమ్ న్యూస్)



స్థానిక పాఠశాల పాత్ ఫైండర్ హై స్కూల్ -ఐనవోలు లో 9 వ తరగతి చదువుతున్న విద్యార్థి గుంపుల అశ్వతేజ్ రెడ్డి ఇటీవల గ్రామం కూనూరు మండలం జఫర్‌గఢ్ జిల్లా జనగాంలో నిర్వహించిన 44 వ సబ్ జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ రాష్ట్ర స్థాయి పోటీలలో అద్భుతమైన ప్రతిభను ప్రదర్శించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనందుకు హర్షం వ్యక్తం చేస్తున్నాము. ఈ విజయానికి కృషి చేసిన శిక్షకులు, తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యం అందరికీ అభినందనలు తెలియజేసు న్నాము. రాబోయే జాతీయ స్థాయి పోటీలలో కూడా విజయం సాధించి రాష్ట్రానికి, పాఠశాలకు మంచి పేరు తెచ్చిపెట్టాలని డైరెక్టర్ వెంకటేశ్వర్ రావు ప్రిన్సిపాల్ సుభానుద్దీన్ కోరుకుంటున్నాము. రాష్ట్ర బాల్ బాడ్మింటన్ జాతీయ స్థాయిలో ఎంపిక అయినట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమణ ప్రకటించారు. రాష్ట్ర స్థాయి కి ఎంపికైనందున జనగామ జిల్లా బాల్ బాడ్మింటన్ అధ్యక్షులు గాదెపాక అయోధ్య ,ప్రధాన కార్యదర్శి నిరటీ ప్రభాకర్, కోశాధికారి కాటం రాజిరెడ్డి, కోచ్ ముచ్చ సుధాకర్ రెడ్డి గార్లు అభినందించారు.

# అందరికీ కృతజ్ఞతలు: ప్రధాని మోదీ

**దేశ విదేశాల నుంచి ప్రధాని మోదీకి వెల్లువెత్తిన జన్మదిన శుభాకాంక్షలు**
**మోదీ జన్మదినోత్సవాన్నిపురస్కరించుకుని దేశ వ్యాప్తంగా సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహణ**
**జనశక్తికి కృతజ్ఞతలు అంటూ ప్రధాని మోదీ ట్వీట్**

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 75వ జన్మదినోత్సవం సందర్భంగా దేశ విదేశాల నుంచి ఆయనకు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ సహా పలువురు ప్రపంచ నేతలు మోదీకి శుభాకాంక్షలు తెలిపారు. దేశీయంగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, కేంద్ర మంత్రులు, సినీ ప్రముఖులు, ముఖ్యమంత్రులు, వ్యాపారవేత్తలు మోదీకి సామాజిక మాధ్యమాల వేదికగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా దేశ వ్యాప్తంగా సేవా కార్యక్రమాలు, ఆరోగ్య శిబిరాలు, రక్తదాన శిబిరాలు, స్వచ్ఛ భారత్ కార్యక్రమాలు నిర్వహించారు. పలు రాష్ట్రాల్లో మోదీ జన్మదినం సందర్భంగా ప్రజాప్రయోజన కార్యక్రమాలు, పథకాల ప్రారంభోత్సవాలు కూడా నిర్వహించారు. జన్మదిన శుభాకాంక్షలపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్పందించారు. ట్విటర్ వేదికగా ధన్యవాదాలు తెలిపారు. "దేశవాసులు, విదేశీ మిత్రుల నుంచి అందిన ప్రేమ, ఆశీర్వాదాలు నాకు ఎంతో ప్రేరణనిస్తాయి. ఇది కేవలం నాకే కాదు... మనం కలిసి చేస్తున్న అభివృద్ధి ప్రయాణానికి ఆప్యాయతగా భావిస్తున్నాను," అని పేర్కొన్నారు. మరింత ఉత్సాహంతో 'వికసిత్ భారత్' లక్ష్యాన్ని సాధించేందుకు తన ప్రతిభ, శక్తిని సమర్పించాలన్న సంకల్పాన్ని మోదీ వ్యక్తం చేశారు. "సానుకూల దృక్పథం, ఆశావాదం మనం ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించేందుకు మార్గం చూపుతున్నాయి. మన దేశ ప్రజల మంచితనమే సమాజాన్ని నిలబెడుతోంది. అందరికీ మంచి ఆరోగ్యం, శ్రేయస్సు కోరుకుంటున్నాను" అని ప్రధాని పేర్కొన్నారు.

# సద్దుల బతుకమ్మకు, దసరా ఉత్సవాలకు విస్తృత ఏర్పాట్లు చేయండి





**రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖామాత్యులు కొండ సురేఖ**
**గ్రేటర్ వరంగల్ నగర మేయర్, జిల్లా కలెక్టర్, సి.పి, లతో కలసి సంబంధిత అధికారులతో ఏర్పాట్ల పై సమీక్షించిన మంత్రి**

జై భీమ్ న్యూస్ వరంగల్

బతుకమ్మ, దసరా పండుగ ఉత్సవాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా విస్తృత ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖామాత్యులు కొండ సురేఖ అధికారులను ఆదేశించారు. బుధవారం కరిమాబాద్ దసరా ఉత్సవ కమిటీ ఆధ్వర్యం లో జిల్లాకలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధ్యక్షతన జిల్లా యంత్రాంగం, జి.డబ్ల్యూ.ఎం.సీ సంయుక్త ఆధ్వర్యంలో రంగలీల మైదానం (ఉర్సు గుట్ట) కరీమాబాద్ ప్రాంతం లో సద్దుల బతుకమ్మ, దసరా పర్వదినం సందర్భం గా నిర్వహించిన సమావేశానికి మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిగా హాజరై నగర మేయర్ గుండు సుధారాణి నగర పోలీసు కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, జిల్లా కలెక్టర్ డా. సత్య శారద, బల్దియా కమీషనర్ చాహత్ బాజ్ పాయి, లతో కలసి సమీక్షించి సమర్ధ నిర్వహణకు సంబంధిత శాఖల అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..తెలంగాణ ఆడపడుచులు ఎంతో భక్తి శ్రద్ధలతో తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా బతుకమ్మ జరుపుకుంటామని వారి సౌకర్యార్థం అవసరమగు ఏర్పాట్లు చేయాలన్నారు. బతుకమ్మ జరుపుకునే అన్ని ప్రాంతాల వద్ద మైదానం చదును, రహదారిపై గుంతలు పూడ్చాలని, డస్టింగ్, లైటింగ్, కలరింగ్, మంచినీటి సౌకర్యం తదితర మౌలిక సదుపాయాలతో పాటు చెరువులలో గుర్రెపు డెక్క తొలగించాలని,ఆయా పనులు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. బతుకమ్మ ఆట స్థలాల వద్ద ప్రతిరోజు శుభ్రం చేయాలని మునిసిపల్ అధికారులను సూచించారు. దసరా పర్వదినం సందర్భంగా రంగలిలా మైదానంలో అంగరంగ వైభవంగా జరుపుకొనే వేడుకలకు దసరా కమిటీ కోరిన విధంగా అన్ని సౌకర్యాలు కల్పించాలని అన్నారు. తగినంత లైటింగ్ పారిశుద్ధ్యం మంచినీటి సౌకర్యం , సీటింగ్ ట్రాఫిక్ నియంత్రణ, మహిళ పురుషుల పోలీసులతో పటిష్ట పోలీసు బందోబస్తు, సిసి కెమెరాల ఏర్పాటు, నిరంతరాయ విద్యుత్ సరఫరా, నగరం నలుమూలల నుండి ప్రజలు వచ్చేలా టిఎస్ఆర్టిసి ద్వారా బస్సుల ఏర్పాటు, పార్కింగ్ , వైద్య ఆరోగ్యశాఖ ద్వారా వైద్య అంబులెన్సు , అగ్నిమాపక యంత్రం ఏర్పాటు, ఆయా చెరువుల వద్ద గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలన్నారు. తెలంగాణ సంప్రదాయం, తెలంగాణ సాంస్కృతి ప్రతిబింబించే విధంగా సాంస్కృతిక కార్యక్రమలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రధాన అంతర్గత రహదారులలో గుంతలను పూడ్చాలన్నారు. ఏలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో అంకిత భావంతో ఏర్పాట్లు చేయాలని మంత్రి కోరారు. ఉర్స్ తో పాటు కాశిబుగ్గ, రంగశాయిపేట, శివనగర్ లలో కూడా ఏర్పాట్లు చేయాలన్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని విజయవంతంగా జరిగేలా ఘనంగా ఏర్పాట్లు చేయాలని మంత్రి అన్నారు. మహిళ సంఘాలచే ఫుడ్ స్టాళ్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. రాష్ట్ర సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ప్రతిరోజూ ఒక జిల్లాలో బతుకమ్మ ఉత్సవాలు పెద్దఎత్తున నిర్వహిస్తున్నారని, ఈ నెల 21న వేయ్యి స్తంభాల దేవాలయంలో నిర్వహిస్తున్న సంబరాలకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని మంత్రి సూచించారు. నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ అన్ని విభాగాల అధికారుల సహకారంతో పండుగల ఏర్పాట్లను విజయవంతం చేయాలని బల్దియా కమిషనర్ ఆయా విభాగాలతో ఇప్పటికే సమావేశాలు ఏర్పాటు చేసి విజయవంతం చేయడానికి తగు సూచనలు చేయడం జరిగిందని, లైటింగ్ డస్టింగ్ బల్దియా వ్యాప్తంగా ఉన్న అన్ని చెరువుల్లో గుర్రపు డేక్క తొలగింపు గతంలో మాదిరిగా ఆలయాలకు లైటింగ్ ఏర్పాట్లు ఏర్పాట్లు చేయడం తో పాటు సద్దుల బతుకమ్మ పండుగ వరకు గుర్రపు డెక్క సకాలంలో తొలగింపుతో పాటు ప్రణాళిక ప్రకారం అన్ని ఏర్పాట్లు పూర్తి చేయుటకు జీడబ్ల్యూఎంసి ముందుకు వెళుతునన్నదని, మంత్రివర్యుల సూచన మేరకు బల్దియా తరపున చేపట్టవలసిన కార్యక్రమాలను సమీక్షించుకొని ఏమైనా అసంపూర్తి గా మిగిలియున్న పనులు ఉంటే పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటామని, నగర పరిధిలోని చెరువుల వద్ద చేయాల్సిన ఏర్పాట్ల గురించి కమిషనర్ క్షేత్రస్థాయిలో పర్యటించి వేగవంతం గా పూర్తి చేయుటకు అధికారులకు సూచనలు చేశారని ఈ సందర్భంగా మేయర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ సద్దుల బతుకమ్మ దసరా నిర్వహణకు చేయాల్సిన ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. బల్దియా సంబంధిత శాఖల అధికారులతో ఆయా పనులు త్వరితంగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. నగర పోలీస్ కమిషనర్ సందర్భంగా ప్రీత్ సింగ్ మాట్లాడుతూ వేడుకలు ప్రశాంతంగా నిర్వహించుటకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం తో పాటు భారీ వాహనాలు ప్రధాన రహదారిపై రాకుండా మళ్లించడం, పార్కింగ్, సిసి కెమెరాలు చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో డిసిపి సలీమా, డిఆర్ ఓ విజయలక్ష్మి, పోలీస్, ట్రాఫిక్ అడిషనల్ డిసిపి ప్రభాకర్ రావు, ఏసీపీ శుభం ప్రకాష్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ జితేందర్ రెడ్డి, ఇరిగేషన్, డిడబ్ల్యూ ఓ, ఎన్పీడీసీఎల్, ఫైర్, మెడికల్ అండ్ హెల్త్, తదితర శాఖల అధికారులు, కార్పొరేటర్ ప్రవీణ్ ఉర్స్, కాశిబుగ్గ, రంగశాయిపేట, శివనగర్ దసరా ఉత్సవ కమిటీ సభ్యులు సంజయ్, కుమార్ మధుసూదన్ రాంమూర్తి సందీప్,బయ్యా స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు







జై భీమ్ న్యూస్ హనుమకొండ

తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలను హనుమకొండ జిల్లాలో బుధవారం ఘనంగా నిర్వహించారు. హనుమకొండ అదాలత్ కూడలి లో తెలంగాణ అమరవీరులకు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, తదితరులు అమరవీరుల స్థూపం వద్ద పూలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అమరవీరుల స్థూపం వద్ద నుండి హనుమకొండ కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజా పాలన వేడుకలకు రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఎగురవేశారు. ప్రజా పాలన దినోత్సవం సందర్భాన్ని పురస్కరించుకుని తెలంగాణ అమరవీరులు, ప్రజా పాలన, జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు గురించి ప్రసంగించారు. కాగా అంతకుముందు కలెక్టరేట్ కు వచ్చిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి పుష్ప గుచ్ఛం అందించగా కలెక్టరేట్ వద్ద పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో వర్దన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు, మేయర్ గుండు సుధారాణి, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రాం రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ ఎండీ. అజీజ్ ఖాన్, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

**ఎన్.ఐ.టీ వద్ద మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి ఘన స్వాగతం..**

వరంగల్ ఎన్.ఐ.టీ కి చేరుకున్న రాష్ట్ర రెవిన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కె.ఆర్ నాగరాజు, హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ పుష్ప గుచ్చాలు, మొక్కలు అందించి ఘన స్వాగతం పలికారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem STRUGGLE FOR JUSTICE TV సామాన్యుడి ఆయుధంగా

# ఆయుధాలు వీడనున్న మావోయిస్టులు?

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

దేశవ్యాప్తంగా మావోయిస్టు ఉద్యమం కీలక మలుపు తిరుగుతోందా? మావోయిస్టులు ఆయుధాలను వదిలిపెట్టే దిశగా అడుగులు వేస్తున్నారనే సమాచారం వెలుగులోకి వచ్చింది. మావోయిస్టు పార్టీ అధికార ప్రతినిధి అభయ్ పేరుతో విడుదలైన లేఖలో "తాత్కాలిక కాల్పుల విరమణ" ప్రకటించడంతో పోలీసు, భద్రతా వర్గాల్లో కలకలం రేగింది. ఆగస్టు 15న హిందీలో రాసిన ఈ లేఖ ఆలస్యంగా మంగళవారం బయటపడింది. లేఖలో "దేశీయ, అంతర్జాతీయ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని, ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా పిలుపునకు స్పందిస్తున్నాం. ఒక నెలపాటు కాల్పుల విరమణ చేసి, ఆయుధాలను విడిచిపెట్టి ప్రజాజీవనంలో కలిసిపోవడానికి సిద్ధంగా ఉన్నాం" అని పేర్కొన్నారు. తుది నిర్ణయానికి రాబోయే ఒక నెలలో ఇతర ప్రాంతాల మావోయిస్టు నేతలతో సంప్రదింపులు జరుపుతామని అభయ్ తెలిపారు.

**ప్రభుత్వ చర్యలు – ఆపరేషన్ 'కగార్' ప్రభావం..**

కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్ మావోయిస్టులకు గట్టి దెబ్బతీసింది. వరుస ఎన్‌కౌంటర్లలో అగ్రనేతలు మరణించడం, భారీ స్థాయిలో లొంగిపోయిన క్యాడర్ వలన మావోయిస్టు శక్తి బలహీనమైందని విశ్లేషకులు చెబుతున్నారు.

**నంబాల కేశవరావు ప్రస్తావన...**

తమ పార్టీ జనరల్ సెక్రటరీ నంబాల కేశవరావు ఎన్‌కౌంటర్‌లో మరణించకముందే శాంతి చర్చల దిశగా ఆలోచన మొదలైందని అభయ్ లేఖలో పేర్కొన్నారు. ఛత్తీస్‌గఢ్ డిప్యూటీ సీఎం, హోంమంత్రి విజయ్ శర్మ: "లేఖ వాస్తవికతను పరిశీలించాల్సిన అవసరం ఉంది" అన్నారు. బస్తర్ రేంజ్ ఐజీ సుందర్ రాజ్: "లేఖ నిజసత్యాలను పరిశీలిస్తున్నాం" అని తెలిపారు. మావోయిస్టుల లేఖ నిజమా కాదా అనేది స్పష్టత రాలేదు. కానీ, ఈ లేఖ మావోయిస్టు –పోలీసు వర్గాల్లో చర్చనీయాంశమై, భవిష్యత్తు పరిణామాలపై ఉత్కంఠను పెంచింది.



# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నిర్వహణకు సన్నద్ధంగా ఉండాలి

**జిల్లా ఎన్నికల అధికారి**

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియో జకవర్గ ఉప ఎన్నికను సజావుగా, సమర్థవంతం గా నిర్వహించడానికి వీలుగా నోడల్ అధికారులు సర్వ సన్నద్ధంగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి కర్ణన్ ఆదేశించారు. మంగళవారం సాయంత్రం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యా లయంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నిర్వహణ పై జిల్లా ఎన్నికల అధికారి నోడల్ అధికారుల తో ప్రాథమిక సన్నాహక సమావేశం నిర్వహించారు. మ్యాన్ పవర్, ఈవిఎం, వివి ప్యాట్ రవాణా, శిక్షణ, మెటీరియల్ మేనేజ్మెంట్, ప్రవర్తన నియమావళి, శాంతి భద్రతలు, వల్నరబు లిటీ మ్యాపింగ్, జిల్లా సెక్యూరిటీ ప్లాన్, వ్యయ పర్యవేక్షణ, మీడియా కమ్యూనికేషన్, ఫిర్యాదుల పరిష్కారం, లైవ్ వెబ్ కాస్ట్, ఎస్.ఎం.ఎస్ మానిటరింగ్, కమ్యూనికేషన్ ప్లాన్, స్వీప్ యాక్టివిటీస్, పోలింగ్ కేంద్రాల్లో కనీస సౌకర్యాల కల్పన తదితర అంశాలపై సన్నద్ధతను సంబంధిత నోడల్ అధికారులను కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఓటర్లను మ్యాన్ పవర్ జాబితాలో ఉండకుండా చూడాలన్నారు. జూబ్లీహి ల్స్ నియోజకవర్గం వ్యాప్తం గా ఓటర్ల అవగాహన కార్యక్రమాల కోసం ఈవీఎం, వీవీపిఏటిలను సిద్ధం చేయాలని సూచించారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ప్రాథమిక సదుపాయాలు ఉండేలా చూడాలన్నారు. స్వీప్, కార్యకలాపాలను ముమ్మరం చేయాలని ఆదేశించారు. జోనల్ కమిషనర్లను స్వీప్ కార్యక లాపాల్లో భాగస్వామ్యం చేయాలన్నారు. మీడియా కమ్యూనికేషన్ కోసం మీడియా సెంటర్ ను ఏర్పాటు చేయాలన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం.. నోడల్ అధికారులు తమ విధులు నిర్వర్తించాలని కమిషనర్ తెలిపారు. వారం రోజుల తర్వాత మరోసారి నోడల్ అధికారులతో సమావేశం నిర్వహిస్తానని, నోడల్ అధికారులు తమ సన్నద్ధత ను తెలిపే పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తో సమావేశానికి హాజరు కావాలని తెలిపారు.



# పోలీసుల సాంకేతిక నైపుణ్యంతో దొరకిన మొబైల్

**బాధితునికి అప్పగించిన సెల్ ఫోన్**



**వరంగల్ (కమలాపూర్) జై భీమ్ క్రైమ్ న్యూస్**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ కమలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధి వంగపల్లి గ్రామానికి చెందిన నకిర్త రాజు కొద్ది రోజుల క్రితం తన విలువైన వన్ ప్లస్ మొబైల్ ఫోన్ (అంచనా విలువ రూ.40,000) పోగొట్టుకున్నారు. మొబైల్ ఫోన్ గల్లంతైన విషయాన్ని స్థానిక పోలీసులకు తెలియజేయగా, కమలాపూర్ పోలీసులు సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి శోధనలు జరిపారు. పోలీసులు క్షుణ్ణంగా అన్వేషించి మొబైల్ ఫోన్‌ను గుర్తించి తిరిగి స్వాధీనం చేసుకున్నారు. బుధవారం ఆ మొబైల్‌ను బాధితుడు నకిర్త రాజుకి అధికారికంగా అప్పగించారు. ఈ సందర్భంగా కమలాపూర్ ఇన్స్పెక్టర్ ఈ. హరికృష్ణ మాట్లాడుతూ %–% ప్రజలు తమ సమస్యలను నిరభ్యంతరంగా పోలీసులకు తెలియజేయాలని, పోలీసులు ఎల్లప్పుడూ ప్రజా భద్రత, ఆస్తి పరిరక్షణ కోసం కృషి చేస్తారని పేర్కొన్నారు. బాధితుడు నకిర్త రాజు పోలీసుల వేగవంతమైన స్పందనపై కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రధాని మోదీ ఒక దేవుడు: బాబా రాందేవ్ ఆసక్తికర వ్యాఖ్యలు

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 75వ జన్మదినం సందర్భంగా యోగా గురువు, పతంజలి సహ వ్యవస్థాపకుడు బాబా రాందేవ్ ఆయనపై ప్రశంసల వర్షం కురిపించారు. మోదీ ఒక దేవుడిలాంటి వారని, ఋషి అని, పర్వతంలాంటి గొప్ప వ్యక్తిత్వం ఉన్నవారని అభివర్ణించారు. బుధవారం మోదీ పుట్టినరోజు సందర్భంగా ఆయన ఐఏఎన్ఎస్ వార్తా సంస్థతో మాట్లాడారు. "మోదీ ఒక దైవ స్వరూపుడు. ఇలాంటి వ్యక్తులు శతాబ్దానికి ఒకరే పుడతారు. ఆయన సనాతన ధర్మానికి, స్వదేశీ ఉద్యమానికి నిజమైన ప్రచారకర్త. ఆయన ఉద్దేశాలు, విధానాలు, నాయకత్వం కేవలం దేశ శ్రేయస్సు కోసమే" అని రాందేవ్ అన్నారు. వికసిత భారత్ కలను సాకారం చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ప్రధాని పుట్టినరోజును పురస్కరించుకుని పతంజలి ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు ప్రకటించారు. విద్యా రంగానికి మోదీ ఇస్తున్న ప్రాధాన్యతకు గుర్తుగా, దేశంలోని అన్ని జిల్లాల్లో ప్రతిభావంతులైన విద్యార్థులను సత్కరించనున్నట్లు తెలిపారు. సీబీఎస్ఈ, రాష్ట్ర బోర్డులు, భారతీయ శిక్షా బోర్డు పరిధిలో 10, 12వ తరగతుల్లో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు రూ. 50,000 చొప్పున నగదు బహుమతి అందిస్తామని వెల్లడించారు. దీంతో పాటు, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే లక్ష్యంతో దేశవ్యాప్తంగా 750 ఉచిత వైద్య, ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇదే సందర్భంలో, మోదీని 'అవతార పురుషుడు' అంటూ ముఖేష్ అంబానీ చేసిన వ్యాఖ్యలపై రాందేవ్ స్పందిస్తూ, "అది ఆయన భావన. నేను మాత్రం మోదీని భగవంతుడి ఆశీర్వాదంగా భావిస్తాను" అని పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ శుభాకాంక్షలు తెలపడంపై మాట్లాడుతూ, "ఒకప్పుడు సుంకాలు విధించిన ట్రంప్ ఇప్పుడు శిష్యుడిలా తిరిగి వస్తున్నారు.

# పోలీస్ కమిషనరేట్ ఆవరణలో దేశభక్తి వాతావరణం

**ఘనంగా ప్రజా పాలన దినోత్సవం 2024**





**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం - 2024 ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను ఎగురవేస్తూ, దేశభక్తి నినాదాలతో కమిషనరేట్ ప్రాంగణం మార్మోగింది. పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ జాతీయ జెండాను ఎగురవేసి సలాం స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ.. దేశ నిర్మాణానికి పునాది ప్రజా పాలన. ప్రజల భద్రత, సంక్షేమం కోసం పోలీస్ విభాగం ఎల్లప్పుడూ అంకితభావంతో పనిచేస్తుంది. ప్రాంగణం మొత్తం త్రివర్ణ పతాకాలతో అలంకరించబడగా, సిబ్బంది నినాదాలతో దేశభక్తి ఉత్సాహం వ్యక్తమైంది. ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా, అదనపు డీసీపీలు రవి, ప్రభాకర్ రావు, సురేష్ కుమార్, ఏసీపీలు, ఆర్ఐలు, ఇన్స్పెక్టర్లు, ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు. పోలీస్ సిబ్బంది అంతా జాతీయ జెండాకు వందనం చేసి దేశభక్తి నిబద్ధతను వ్యక్తం చేశారు.

# పోలీస్ కమిషనరేట్‌లో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

**జై భీమ్ న్యూస్ వరంగల్**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం –2024 ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ కమిషనరేట్ పరిపాలన భవనం ప్రాంగణంలో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా, అదనపు డీసీపీలు రవి,ప్రభాకర్ రావు, సురేష్ కుమార్ తో పాటు, ఏసీపీలు ఆర్. ఐలు, ఇన్స్ స్పెక్టర్లు, ఎస్. ఐలు ఇతర పోలీస్ విభాగాలకు చెందిన పోలీస్ అధికారులు, సిబ్బంది, పరిపాలన సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం వేడుకలు

**మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, ఐపిఎస్ చేతులమీదుగా జాతీయ జెండా ఆవిష్కరణ**

**మహబూబాబాద్ జిల్లా జై భీమ్ న్యూస్**





బుధవారం ఉదయం 8:45 గంటలకు, మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో "తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, ఐపిఎస్. ఆవిష్కరించారు. అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. జిల్లా ఎస్పీ పోలీసు అధికారులు, సిబ్బంది మరియు జిల్లా ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ ఇలా అన్నారు. 1947 ఆగస్టు 15న భారత్ స్వాతంత్ర్యం పొందినా, హైదరాబాద్ సంస్థానం నిజాం పాలనలో కొనసాగిందని గుర్తుచేశారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ నేతృత్వంలో జరిగిన ఆపరేషన్ పోలో విజయవంతమై, 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ రాష్ట్రం భారత యూనియన్‌లో విలీనం అయ్యిందని వివరించారు. అందుకే సెప్టెంబర్ 17ను తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంగా జరుపుకుంటున్నామని చెప్పారు. ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రభుత్వం, ప్రజల కోసం పని చేసే ప్రభుత్వమే ప్రజాపాలన అని అన్నారు. ప్రతి పల్లె, ప్రతి వాడ, ప్రతి ఇంటికి ప్రభుత్వ సేవలు చేరడం ప్రజాపాలన యొక్క అసలు అర్థమని పేర్కొన్నారు. ఉద్యోగంలో చేరిన మొదటి రోజు ఉత్సాహం ఎలా ఉంటుందో, అదే ఉత్సాహం చివరి వరకు కొనసాగిస్తూ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజాపాలన దినోత్సవం మనకు సేవాభావం, సమానత్వం, న్యాయం అనే విలువలను గుర్తుచేస్తుందని ఎస్పీ అన్నారు.

# పౌరుల పాలనకు పునాది వేసిన చారిత్రక రోజు

**ఎమ్మెల్యే నాయిని రాజేందర్**





**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

సెప్టెంబర్ 17 ప్రజా పాలన దినోత్సవంలో భాగంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో మరియు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం.. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, శాసనసభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 17, 1948 తేదీ తెలంగాణ చరిత్రలో మైలురాయి. నాటి నిస్సహాయతను అధిగమించి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజాస్వామ్య పరిపాలనకు బాటలు వేసిన రోజుగా ఈ దినాన్ని గుర్తించాలి. నిజాం పాలన నుంచి విముక్తి కోసం ప్రజలు చేసిన త్యాగాలను ఈ తరాలు మరిచిపోకూడదు. యువతకు ఈ చరిత్రను స్ఫూర్తిగా నిలపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా తెలంగాణ శాసన మండలి సభ్యులు బస్వరాజు సారయ్య, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, పార్టీలో ప్రముఖ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# పోలీస్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించిన ములుగు జిల్లా ఎస్పీ

**ములుగు. జై భీమ్ న్యూస్**

ములుగు జిల్లా పోలీస్ కార్యాలయం ప్రాంగణంలో ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించబడింది. ఇటి కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డాక్టర్.శబరీష్.పి ఐపిఎస్ ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ప్రజల భద్రత, శాంతి భద్రతా పరిరక్షణలో ప్రతి పోలీసు సిబ్బంది మరింత కృషి చేయాలని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో ఏటూరు నాగారం ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ ఐపీఎస్, డిసిఆర్బి డిఎస్పి కిషోర్ కుమార్, ములుగు డిఎస్పి రవీందర్, సిఐలు, ఆర్ఐలు, ఎస్సైలు ఆర్ఎస్ఐలు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# భూమి విషయంలో తప్పుడు ఆరోపణలు చేసిన వారిపై న్యాయ పోరాటం

**బెంగళూరు జై భీమ్ న్యూస్ :**

భూమికి సంబంధించిన కేసు కోర్టులో వివాదం ఉన్నప్పటికీ మీడియాలో తప్పుడు ఆరోపణలు చేసిన వారిపై న్యాయపోరాటం చేస్తామని కర్ణాటక రిపబ్లికన్ సంఘటనే రాష్ట్ర అధ్యక్షుడు బేలత్తూరు వెంకటేష్ అన్నారు. బెంగళూరు నగరంలోని మహదేవపుర నియోజకవర్గంలోనీ కె దొమ్మసంద్రలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కొన్ని మీడియా సంస్థలు ఎ. బాబు పేరును చెడగొట్టడానికి ప్రయత్నించాయని అన్నారు. బెంగళూరు తూర్పు తాలూకా బిదరహల్లి హొబ్లిలోని దొమ్మసంద్రలోని సర్వే నంబర్ 97 భూమికి సంబంధించి దళితులకు చెందిన భూమిని ఆయన ఆక్రమించుకున్నారని, ప్రకటనలు చేస్తూ తప్పుడు ప్రచారం చేయడం ద్వారా ఆయన పేరును చెడగొట్టాలని ప్రయత్నించారు. ఈ భూమికి సంబంధించిన కేసు కోర్టులో కేసు నమోదు అవుతున్నప్పటికీ, బాబు తన ప్రాణాలకు ముప్పు కలిగిస్తున్నాడని, ఆయన వ్యక్తిత్వాన్ని దెబ్బతీస్తున్నాడని ఆయనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. బాబుకు ఈ భూమికి ఎటువంటి సంబంధం లేదు. బాబు మొదటి భార్య వారసత్వంగా వచ్చిన ఆస్తిని పంచుకోవాలని కోర్టులో కేసు దాఖలు చేశారు. ఆయన భూమిని అక్రమంగా ఆక్రమించుకున్నారని ఆరోపించిన వ్యక్తులు దానిని పత్రాలతో నిరూపించాలని ఆయన అన్నారు. లేని తరుణంలో వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు.



# సెప్టెంబర్ 17 విలీనం కాదు - విమోచన కాదు.. ముమ్మాటికి విద్రోహమే

**పిడిఎస్యు ఉమ్మడి వరంగల్ ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

కాకతీయ యూనివర్సిటీ మొదటి గెట్ ముద్దు ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17న విద్రోహం దినంగా జరపడం జరిగింది. ఈ సందర్భంగా ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్ మాట్లాడుతూ 1948 సెప్టెంబర్ 17ను కొందరు విలీనం విమోచన పేర్లతో పిలుస్తూ చరిత్రను వక్రీకరిస్తున్నారని నిజంగా ఆ రోజు తెలంగాణలో జరిగింది విద్రోహమే అని అన్నారు నిజాం రాజరికనికి జాగిర్దారులకి వ్యతిరేకంగా ప్రజలు కమ్యూనిస్టులతో కలిసి పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించి నిజాం సైన్యాన్ని జమీందారులను జాగిదారులను తరిమి కొట్టి 3 వేల గ్రామాలను స్వతంత్ర గ్రామాలుగా ప్రకటించి కమ్యూనిస్టులతో కలిసి 10 లక్షల ఎకరాల్లో ఎర్రజెండాలు పాతి ప్రజలు కమ్యూనిస్టులు విరోచిత పోరాటం చూసి ఇంకా తట్టుకోలేక నెహ్రూ, పటేల్ దగ్గర నిజాం మోకరిల్లి వాళ్లతో ఒప్పందం కుదుర్చుకొని తెలంగాణలో యూనియన్ సైన్యం రజాకార్ల సైన్యంతో కలిసి గ్రామాల మీద పడి నాలుగు వేల మందిని కాల్చి చంపి మహిళను వివస్త్రాలను చేసి అత్యాచారం చేసి ప్రజల చేతిలో ఉన్న పది లక్షల ఎకరాల భూమిని తిరిగి భూస్వాములకు అప్పజెప్పిన రోజును విద్రోహ దినంగా చూడాలన్నారు ఇవాళ కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను మొత్తం కూడా బడా కార్పొరేట్లకు అప్పచెప్పుతూ దేశ సంపద మొత్తం కూడా దోచిపెడుతున్న స్థితి ఉందన్నారు. ఇవాళ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యారంగాన్ని మొత్తం కూడా నిర్వీర్యం చేసే దిశగా అడుగులు వేస్తుందని 8600 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయకుండా విద్యార్థి జీవితాలతో చెలగాటమాడుతున్నారన్నారు. తక్షణమే స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ ని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నాలుగు ప్రైవేటు యూనివర్సిటీలకు అనుమతులు ఇవ్వడన్ని ఖండిస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా కోశాధికారి సమాజి పవన్, సభ్యుల రాజేష్, గణేష్, యూనివర్సిటీ నాయకులు వైష్ణవి, నందిని,రాజేష్, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.




# యూనివర్సిటీ అంబాసిడర్లు పూర్వ విద్యార్థులే మా బలం





**కాకతీయ యూనివర్సిటీ వైస్‌చాన్స్‌లర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి**

**అమెరికా, జై భీమ్ న్యూస్**

కాకతీయ యూనివర్సిటీ ఫార్మసీ విభాగం గోల్డెన్ జూబిలీ వేడుకల సందర్భంగా, అమెరికా పర్యటనలో ఉన్న వైస్‌చాన్స్‌లర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి, అమెరికా సంయుక్త రాష్ట్రాల న్యూ జెర్సీ అండ్ అట్లాంటా లో నిర్వహించిన సెలెబ్రేట్ అండ్ కాంట్రిబ్యూట్ అనే థీమ్‌తో జరిగిన మూడు రోజుల ప్రత్యేక సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశాన్ని ఫార్మసీ అలుమ్ని చాప్టర్ అధ్యక్షుడు డాక్టర్ సాంబా రెడ్డి ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థులు, వారి కుటుంబ సభ్యులు, విశ్రాంత అధ్యాపకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్‌చాన్స్‌లర్ మాట్లాడుతూ... యూనివర్సిటీ అంబాసిడర్లు అంటే మన పూర్వ విద్యార్థులే వారే మా బలం" అని వీసీ పేర్కొన్నారు. 50 ఏళ్ల అకాడమిక్ ప్రయాణంలో 3000 మంది బి.ఫార్మసీ, 1800 మంది ఎం.ఫార్మసీ, 370 మంది పీహెచ్‌డీ పట్టాలు పొంది ప్రపంచవ్యాప్తంగా శాస్త్రవేత్తలు, బోధకులు, వ్యాపారవేత్తలు, నియంత్రణ సంస్థల అధికారులుగా ఎదిగారని తెలిపారు. డాక్టర్ మన్సూర్ ఖాన్ (యూఎస్ ఎఫ్.డి.ఎ మాజీ సంచాలకులు), డాక్టర్ మురళీకృష్ణ డివి (దివిస్ లాబ్స్ వ్యవస్థాపకులు), డాక్టర్ సాంబా రెడ్డి (టెక్సస్ ఏ అండ్ ఎమ్ యూనివర్సిటీ) లాంటి ప్రముఖులను విశేషంగా ప్రస్తావించారు. వీరి పరిశోధనలో పుట్టిన ఎన్నో ఔషధాలు ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ (ఎఫ్.డి.ఎ) ద్వారా అనుమతి పొందినట్లు వివరించారు.

**మరణించిన ఆచార్యునికి నివాళి...**

ఫార్మసీ విభాగానికి చెందిన విశ్రాంత ఆచార్యులు వై. మధుసూదన్ రావు మరణం పట్ల వీసీ సంతాపం తెలిపారు. అలాగే ఆచార్యులు సి.కే. కొకటే, మల్లారెడ్డి, అమరేశ్వర్, రామ్ బహు, డి. రామకృష్ణ, ఎం.సి. ప్రభాకర చేసిన సేవలను కొనియాడారు. భవిష్యత్ ప్రణాళికలు అలుమ్ని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ప్రారంభం ప్రపంచవ్యాప్త ఫార్మసీ అకాడమీ ఇండస్ట్రీ కలయిక విద్యార్థి ఫ్యాకల్టీ మార్పిడి అవగాహనా ఒప్పందాలు ఫార్మసీ రంగం నూతన పోకడలకు అనుగుణంగా శిక్షణ, పారిశ్రామిక యాత్రలు "అలుమ్ని గోల్డెన్ జూబిలీ రీసెర్చ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్" స్థాపన భారత్ అమెరికా సంయుక్త రీసెర్చ్ గ్రాంట్ ఏర్పాటు ఆన్లైన్ బోధన, గ్లోబల్ రీసెర్చ్ నెట్‌వర్కింగ్ డిసెంబర్‌లో వరంగల్‌లో గోల్డెన్ జూబిలీ ముగింపు.. వచ్చే డిసెంబర్‌లో వరంగల్‌లో జరగనున్న గోల్డెన్ జూబిలీ సమారోహంలో అందరూ పాల్గొని భవిష్యత్ ప్రణాళికలకు తోడ్పడాలని ఆచార్య ప్రతాప్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అమెరికా చాప్టర్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ పరుచూరి, అనేకమంది పూర్వ విద్యార్థులు, విశ్రాంత అధ్యాపకులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 17 విద్రోహ దినమే

**పిడిఎస్‌యూ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్**




**హన్మకొండ, జై భీమ్ న్యూస్**

కాకతీయ విశ్వవిద్యాలయం మొదటి గేట్ వద్ద, పిడిఎస్‌యూ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17ని "విద్రోహ దినం"గా పాటించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్ మాట్లాడుతూ... 1948 సెప్టెంబర్ 17ను కొందరు 'విలీనం, విమోచన' పేర్లతో వక్రీకరిస్తున్నా, అది ముమ్మాటికి విద్రోహ దినమే అన్నారు. నిజాం రాజరికానికి, జాగిర్దారులకీ వ్యతిరేకంగా ప్రజలు కమ్యూనిస్టులతో కలిసి పోరాడి 3 వేల గ్రామాలను స్వతంత్ర గ్రామాలుగా ప్రకటించారు. 10 లక్షల ఎకరాల భూమిపై ఎర్రజెండాలు ఎగరేశారు. ఈ పోరాటం భయపడి నిజాం, నెహ్రూ%-%పటేల్ దగ్గర ఒప్పందం చేసుకుని, యూనియన్ సైన్యం%-%రజాకార్లతో కలిసి ప్రజలపై దాడి చేశారు. 4 వేలమంది అమరులు, అనేకమంది మహిళలపై దారుణాలు జరిగి, ప్రజల భూములు తిరిగి భూస్వాములకు అప్పగించబడ్డాయి. కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను బడా కార్పొరేట్లకు అప్పగిస్తోందని మండిపడ్డారు. రాష్ట్రంలో 8600 కోట్ల స్కాలర్షిప్ %ఽ% ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలు విద్యార్థులపై భారంగా మిగిలి ఉన్నాయని విమర్శించారు. తక్షణమే బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రైవేటు యూనివర్సిటీలకు ఇచ్చిన అనుమతులను తీవ్రంగా ఖండిస్తున్నామని మహేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యూ జిల్లా కోశాధికారి సమాజి పవన్, సభ్యులు రాజేష్, గణేష్, యూనివర్సిటీ నాయకులు వైష్ణవి, నందిని, రాజేష్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యాన్ని పటిష్టంగా నిలబెట్టే బాధ్యత మనందరిది

**కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం**




**హన్మకొండ జై భీమ్ న్యూస్**

కాకతీయ విశ్వవిద్యాలయ పరిపాలన భవన ప్రాంగణంలో మంగళవారం జరిగిన తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం జాతీయ జెండాను ఆవిష్కరించి, ఉద్యోగులు, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని పటిష్టంగా నిలబెట్టడం ప్రతి పౌరుడి బాధ్యత. తెలంగాణా ప్రజల రాజకీయ సాంస్కృతిక చైతన్యానికి ఈ రోజు నాంది పలికింది" అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు ఆచార్య బి. సురేష్ లాల్, కే. అనితారెడ్డి, ప్రిన్సిపాళ్లు ఆచార్య టి. మనోహర్, ఆచార్య ఎస్. నరసింహ చారి, విశ్రాంత ప్రస్తుత అధ్యాపకులు ఆచార్య పి. మల్లారెడ్డి, ఆచార్య ఈసం నారాయణ, ఆచార్య ఎన్. వాసుదేవ రెడ్డి, ఆచార్య ఎం. ఇస్తారి, అధికారులు డాక్టర్ ఎల్.పి. రాజ్ కుమార్, డిప్యూటీ రిజిస్ట్రార్ ఎల్. రాము, సహాయ రిజిస్ట్రార్ సిహెచ్. ప్రణయ్ కుమార్. ప్రజా సంబంధాల అధికారి డాక్టర్ పృథ్వీరాజ్ ఈ కార్యక్రమానికి సంయోజకులుగా వ్యవహరించారు.

# వరంగల్ కలెక్టరేట్ ప్రాంగణంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ సత్య శారదా

**జై భీమ్ న్యూస్ వరంగల**

ప్రజా పాలన సందర్భంగా జిల్లా కలెక్టరేట్ ప్రాంగణం లో బుధవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పోలీసు గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, డిఆర్ ఓ విజయలక్ష్మి, కలెక్టరేట్లోని వివిధ విభాగాల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.





జై భీమ్ POWER OF PEOPLE తెలుగు దినపత్రిక Jai Bheem

# ప్రైవేట్ హాస్పిటల్‌లు ఆరోగ్య శ్రీ సేవలు నిలిపివేతపై వెనక్కి తగ్గాలి

**మంత్రి పొన్నం ప్రభాకర్ రవాణా బీ.సీ సంక్షేమ శాఖ మంత్రి**

**జై భీమ్ న్యూస్ హన్మకొండ**

ఆరోగ్య శ్రీ నిలివివేయడం వల్ల పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మానవీయ కోణంలో హాస్పిటల్ యాజమాన్యాలు ఆరోగ్య శ్రీ సేవలు పునరుద్ధరించాలి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రజాపాలన ప్రభుత్వం ఏర్పడగానే ఆరోగ్యశ్రీ ఉచిత వైద్య పరిమితి ఐదు లక్షల నుండి పది లక్షల పెంచడంతోపాటు గడిచిన 21 నెలలలో రాష్ట్ర వ్యాప్తంగా 1779 కోట్ల రూపాయలను ఆరోగ్య శ్రీ కింద ప్రైవేట్ హాస్పిటల్ లకు ప్రభుత్వం చెల్లించింది. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే 1375 వైద్య చికిత్సల చార్జీలను సగటున 22 శాతానికి పైగా పెంచింది.. కొత్తగా 163 రకాల ఖరీదైన వైద్య సేవలను ఆరోగ్య శ్రీ లో చేర్చి పేదలకు ఇబ్బందులు లేకుండా మరిన్ని వైద్య సేవలను అందుబాటులోకి తెచ్చింది.. కొత్త ప్యాకేజీల చేర్పుతో అదనంగా 487.29 కోట్ల రూపాయలు పేదలకు ప్రభుత్వం ఖర్చు చేస్తుంది.. 2014-23 నవంబర్ వరకు సగటున నెలకు 57 కోట్ల రూపాయలు హాస్పిటల్ లకు చెల్లించగా 2023 డిసెంబర్ నుండి 2024 డిసెంబర్ వరకు సగటున 75 కోట్లు ప్రభుత్వం చెల్లించింది.. మా మంత్రి దామోదర రాజనర్సింహ ప్రైవేట్ హాస్పిటల్ యాజమాన్యాలతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతున్నారు. ఇప్పటికే రెండు రోజుల్లోనే 100 కోట్లు ప్రైవేట్ హాస్పిటల్ లకు విడుదల చేశారు... ఆ డబ్బులు హాస్పిటల్ ఖాతాలో జమ అయ్యాయి... పెండింగ్ డబ్బులు విడతల వారిగా చెల్లిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృశ్య హాస్పిటల్ యాజమాన్యాలు అర్థం చేసుకోవాలి..హాస్పిటల్ యాజమాన్యాలు మానవీయ కోణంలో వెంటనే ఆరోగ్య శ్రీ సేవలను పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు.



## వరంగల్ లో ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ**





**జై భీమ్ న్యూస్ వరంగల్**

వరంగల్ ఓ సిటీ ఎదురుగా గల ఐ. డి. ఓ. సి మైదానంలో బుధవారం తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు జిల్లా యంత్రాంగం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసింది. ముఖ్య అతిథిగా రాష్ట్ర అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించిన మంత్రి, పుర ప్రముఖులకు, అధికార అనధికారులకు ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రగతిని, సెప్టెంబర్ 17 ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రజనుద్దేశించి మంత్రి కొండా సురేఖ ప్రసంగించారు. ఆంతకుముందు "విశ్వకర్మ జయంతి సందర్భంగా ఐ.డి.ఓ.సీ లో మంత్రి కొండా సురేఖ విశ్వకర్మ మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ వేడుకల్లో గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, జి.డబ్ల్యూ. ఎం.సీ కమిషనర్ చాహాత్ బాజ్ పాయి , డి.సి.పి అంకిత్ కుమార్,అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డి.ఎఫ్. ఓ అనుజ్ అగర్వాల్, ఏ.సీ.పీ శుభం, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, ఆర్డీఓ , పుర ప్రముఖులు, అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, ప్రజలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆచరణలో ప్రజాపాలన ఇబ్బందుల్లో విద్యార్థులు

**విద్యార్థులపై భారంగా ప్రజాపాలన వేడుకలు**
**ఓసిటి మైదానానికి కాలినడకన తరలింపు విద్యార్థుల ఇబ్బందులు**



**వరంగల్ జై భీమ్ న్యూస్**

ప్రజాపాలన దినోత్సవం వేడుకలు శోభాయమానంగా జరగాల్సిన చోట, విద్యార్థులపై భారంగా మారాయి. అధికారులు ఇచ్చిన ఆదేశాల మేరకు కాశిబుగ్గ గుడి బడి నుంచి వందలాది మంది చిన్నారులను ఓసిటి మైదానానికి కాలినడకన తరలించడంతో పరిస్థితి అసహజంగా మారింది.

**విద్యార్థుల కష్టాలు..**

కిలోమీటర్ల మేర నడకతో చిన్నారులు అలసటకు గురయ్యారు, ఎండ, ధూళి మధ్యలో అరకొరగా తాగునీరు, వసతులు పిల్లలు అసహనం వ్యక్తం చేస్తూ ఇది వేడుకా? లేక శ్రమా? అని ఆవేదన

**తల్లిదండ్రుల ఆవేదన..**

తల్లిదండ్రులు మండిపడుతూ ప్రజల పాలన అంటే పిల్లల ఇబ్బందులా? అని ప్రశ్నించారు. విద్యార్థులను ఇలాంటి కష్టాల్లోకి నెట్టడం సరికాదని ఖండించారు.

**ప్రజాప్రతినిధులకు విజ్ఞప్తి**

విద్యార్థులను అవసరంలేకుండా వేడుకల కోసం వినియోగించరాదు. భవిష్యత్తులో ఇటువంటి సందర్భాల్లో రవాణా, తాగునీరు, వసతులు కల్పించాలని తల్లిదండ్రులు డిమాండ్ చేశారు.

## అమరావతిలో ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకున్న మంచు లక్ష్మి

నటి, నిర్మాత మంచు లక్ష్మి తన సేవా కార్యక్రమాలను ఆంధ్రప్రదేశ్‌కు విస్తరించారు. 'టీచ్ ఫర్ చేంజ్' అనే తన స్వచ్ఛంద సంస్థ ద్వారా తాజాగా అమరావతి పరిధిలోని పది ప్రభుత్వ పాఠశాలలను ఆమె దత్తత తీసుకున్నారు. ఇటీవల తెలంగాణలోని జగిత్యాల జిల్లాలో పది పాఠశాలలను దత్తత తీసుకున్నామని గుర్తుచేసిన మంచు లక్ష్మి, ఇప్పుడు అమరావతిలో ఈ కార్యక్రమం చేపట్టడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. తమ సంస్థతో పాటు మరికొందరు దాతల సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె వివరించారు. దత్తత తీసుకున్న పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. "పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవడమే మా లక్ష్యం. పాఠశాలలకు ఏం కావాలో అవన్నీ మేం సమకూరుస్తాం" అని ఆమె పేర్కొన్నారు. తమ సేవలు కేవలం తెలుగు రాష్ట్రాలకే పరిమితం కాలేదని, ఇప్పటికే కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో కూడా అనేక ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేశామని మంచు లక్ష్మి తెలిపారు.

## తెలంగాణ నూతన విద్యా విధానం రూపకల్పన పై సీ.ఎం ఏ.రేవంత్ రెడ్డి సమీక్ష



**జై భీమ్ న్యూస్ హైదరాబాద్**

తెలంగాణలో పేద, మధ్యతరగతి పిల్లలకు అత్యున్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందించాలని నేను వ్యక్తిగతంగా గట్టి సంకల్పంతో ఉన్నాను అని ఈ విషయంలో ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కోవడానికి నేను సిద్ధం.అని విద్యా విధానం లో సమూల మార్పులు, ప్రక్షాళన జరిగి తీరాల్సిందే.అని సీ.ఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రతిపాదిత నూతన విద్యా పాలసీ కేవలం విద్యా వ్యవస్థలో మార్పు తేవడం మాత్రమే కాదు పేదరిక నిర్మూలన సాధించేలా ఉండాలి. విద్యారంగంలో గతంలో ఉస్మానియా,కాకతీయ యూనివర్సిటీ లు కీలక పాత్ర పోషించాయి. ఏడాదికి 1.10 లక్షల మంది ఇంజనీరింగ్ విద్యార్థులు ఉత్తీర్ణులు అవుతుంటే వారి లో 15 శాతం మంది మాత్రమే ఉద్యోగాలు పొందుతున్నారు. నాణ్యత, నైపుణ్యత కొరవడటం సమస్యకు కారణం. పేదరిక నిర్మూలన జరగాలంటే విద్య ఒక్కటే మార్గం అని నేను బలంగా నమ్ముతున్నాను. విద్యా విధానం లో సమూల మార్పులు తీసుకురావడమే నా ధ్యేయం,అని చెప్పారు. నూతన విద్యా పాలసీ ఆ దిశగా రూపకల్పన జరగాలి. మేధావులు, విద్యాధికుల నుండి సూచనలు, సలహాలు తీసుకుని కొత్త పాలసీ రూపొందించాలి. ఈ పాలసీ దేశ విద్యా వ్యవస్థకు ఆదర్శంగా ఉండాలి. 73 లక్షల మంది యువత కు మంచి భవిష్యత్తు ఇవ్వాలన్నదే నా తపన, అని సీ.ఎం తెలిపారు. ఒకటి నుంచి 12వ తరగతుల వరకు సమూల మార్పులు రావాలి. విద్య విషయం లో సమాజానికి మేలు జరుగుతుందంటే ఎలాంటి నిర్ణయం తీసుకోవడానికైనా నేను సిద్ధం అని సీఎం పేర్కొన్నారు. ఈ సమీక్షలో ఎం.ఎల్సీ కోదండరాం, కె. కేశవ రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రామకృష్ణారావు, ఆకునూరి మురళి, శ్రీపాల్ రెడ్డి, ఏ.వీ.ఎన్ రెడ్డి, మల్క కొమరయ్య, విద్యావేత్తలు,అన్ని యూనివర్సిటీ ల వైస్ చాన్సలర్స్ లు ఎడ్యుకేషన్ సెక్రటరీ యోగితా రాణా, తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ .బాల కిష్టా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.౦

## ప్రధాని మోదీ బయోపిక్ ప్రకటన..

**(హైదరాబాద్ జై భీమ్ న్యూస్)**

"మా వందే" పేరుతో ప్రధాని మోదీ బయోపిక్.. మోదీ పాత్రలో నటించనున్న ఉన్నిముకుందన్.. నిర్మాతగా వీర్ రెడ్డి, దర్శకుడిగా క్రాంతికుమార్.. పలు భాషల్లో విడుదల కానున్న మోదీ బయోపిక్..




## హైడ్రాలో ఘనంగా ప్రజాపాలనా దినోత్సవం జాతీయ జెండాను ఆవిష్కరించిన కమిషనర్




**జై భీమ్ న్యూస్ హైదరాబాద్**

ప్రజల అవసరాలు, ఆకాంక్షలకు అనుగుణంగా పని చేయాలని హైడ్రా కమిషనర్ ఏ.వీ రంగనాథ్ గారు దిశానిర్దేశం చేశారు. ప్రజల సాధకబాధలను అర్థం చేసుకుని సమస్యలను పరిష్కరించే విధంగా అందరూ పని చేయాలని సూచించారు. హైడ్రా కార్యాలయంలో ప్రజాపాలనా దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి.. జాతీయ జెండాను హైడ్రా కమిషనర్ ఏ.వీ రంగనాథ్ ఆవిష్కరించిన అనంతరం ప్రసంగించారు. 1948, సెప్టెంబరు 17న భారత ప్రభుత్వంలో హైదరాబాద్ రాష్ట్రం విలీనమైన సందర్భాన్ని, నాటి పోరాటాన్ని కమిషనర్ వివరించారు. ప్రజాపాలనకు హారతి పట్టిన రోజుగా సెప్టెంబరు 17ను అభివర్ణించారు. అందుకే సెప్టెంబరు 17ను ప్రజా పాలన దినోత్సవంగా ప్రభుత్వం ప్రకటించిందన్నారు. ప్రజాభిష్టం మేరకు పాలన సాగించాలని.. అప్పుడే వారి మన్ననలు, మద్దతు పొందగలమన్నారు. ఇందుకు హైడ్రాలో పని చేస్తున్న ప్రతి ఒక్కరూ కంకణబద్ధులు కావాలని.. వారి సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేయాలని సూచించారు. ప్రజాపాలన దినోత్సవం ముఖ్య ఉద్దేశం కూడా ఇదేనని అన్నారు. అందరికీ ప్రజాపాలన దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన భూపాలపల్లి ఎస్పీ



**భూపాలపల్లి. జై భీమ్ న్యూస్**

భూపాలపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజా పాలన దినోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఐపిఎస్ పాల్గొని మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి కృషి, పట్టుదలతో 1948 సెప్టెంబర్ 17న తెలంగాణ సువిశాల భారతదేశంలో విలీనం అయ్యి ప్రజాస్వామ్య దశలోకి ప్రవేశించిందని వివరించారు. రాచరిక పరిపాలన నుండి ప్రజల పాలన వైపు వచ్చిన ఈ పరివర్తన ప్రజాస్వామ్య శక్తికి ప్రతీక అని పేర్కొన్నారు. అదేవిధంగా, ఎస్పీ పోలీసు సిబ్బందిని ఉద్దేశించి %-% ప్రజల రక్షణే తమ ధ్యేయమని, ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలని సూచించారు. అధికారులు, సిబ్బంది మరింత సమన్వయంతో, నిజాయితీతో విధులు నిర్వహించి జిల్లా పోలీస్ శాఖకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి అదనపు ఎస్పీ నరేష్ భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు ఆర్ఐ రత్నం , సిఐలు ఎస్ఐలు, డిపిఓ స్టాఫ్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# కే.యూలో ఆర్చరీ సెలెక్షన్స్



**జై భీమ్ న్యూస్ కే.యూ క్యాంపస్**

యూనివర్సిటీ స్పోర్ట్ బోర్డు, కాకతీయ యూనివర్సిటీ ఆధ్వర్యంలో 17 సెప్టెంబర్, 2025 రోజున "ఆర్చరీ పురుషులు, మహిళల జట్లు" సెలెక్షన్స్ జరిగాయి. ఇందులో వరంగల్, ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లాల నుండి ఆర్చరీ క్రీడాకారులు తన్వీర్ కౌసర్, త్రిశూల్ , రమ్య శ్రీ, మనసుర హసీభ, వెంకటేష్, ఆనంద్, అశ్విత్ దొర, గంగ రాజు, సునీల్ పాల్గొన్నారు. ఈ జట్లు అక్టోబర్ లో జరుగు ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ ఛాంపియన్షిప్లో హెచ్.ఎన్ యూనివర్సిటీ, పఠాన్, గురు కాశి యూనివర్సిటీ, పంజాబ్ లో పాల్గొంటారు. ఈ సెలెక్షన్స్ లో ప్రొఫ్. వెంకయ్య, సెక్రటరీ స్పోర్ట్ బోర్డు గారు, సెలెక్టర్ లు డాక్టర్ ఎ.టి.బి.టి. ప్రసాద్, డాక్టర్ కుమారస్వామి, రాజేష్, ఆంజనేయులు, పర్వీన్ క్రీడాభిమానులు పాల్గొన్నారు.

## కే.యూ ఇంజనీరింగ్ కాలేజీలో యాంటీ ర్యాగింగ్, మాలికద్రవ్యాల దుర్వినియోగ అవగాహన సదస్సు





**జై భీమ్ న్యూస్ కే.యూ క్యాంపస్**

కే.యూ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ సెమినార్ హాల్లో యాంటీ-ర్యాగింగ్, మాదకద్రవ్యాల దుర్వినియోగ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది, దీనికి కే. యూ పోలీస్ స్టేషన్ సబ్-ఇన్స్పెక్టర్ పి. శ్రీకాంత్ ముఖ్య అతిథిగా వ్యవహరించారు. ర్యాగింగ్, మాదకద్రవ్యాల దుర్వినియోగం యొక్క పరిణామాలను వివరిస్తూ, సైబర్ నేరాలపై విద్యార్థులను హెచ్చరించి, సమాజంలో అవగాహన కల్పించాలని వారిని కొరారు, అలాగే 112 (జాతీయ అత్యవసర పరిస్థితి), 1930 (సైబర్ క్రైమ్) హెల్ప్లైన్ నంబర్లను కూడా పంచుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ రమణ, శ్రీకాంత్ ని జ్ఞాపికతో సత్కరించారు. అధ్యాపక సభ్యులు డాక్టర్ ఎన్. సత్యశివ ప్రసాద్, ఆర్. దయాకర్, డాక్టర్ కె. శ్రీధర్, ఆర్.డి. ప్రసాద్, అమరేందర్, డి. ప్రియాంక, ఇంజనీరింగ్ విద్యార్థి విద్యార్థినులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పింగిళి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో "గట్ టు గ్రీన్" వర్క్‌షాప్

**జై భీమ్ న్యూస్ హన్మకొండ**

వడ్డేపల్లి, హనుమకొండలోని పింగిళి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (స్వయం శాసిత) లో అంతర్జాతీయ సూక్ష్మజీవుల దినోత్సవం-2025 సందర్భంగా "గట్ టు గ్రీన్: మైక్రోబయల్ పాత్వేస్ టు వెల్నెస్, సస్టైనబిలిటీ" పై ఒక రోజు వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ. బి. చంద్రమౌళి అధ్యక్షత వహించగా, ప్రొ. ఎస్.ఎం.రెడ్డి (ఎమెరిటస్ ప్రొఫెసర్) ప్రధాన అతిథిగా, ప్రొ. ఎస్.రామ్ రెడ్డి గౌరవ అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని డా.జి.రేణుక, సహాయ ప్రొఫెసర్, మైక్రోబయాలజీ విభాగాధిపతి సమన్వయించారు. విద్యార్థుల సృజనాత్మకతను ప్రోత్సహిస్తూ మైక్రోబ రంగోలీ, పోస్టర్ ప్రదర్శనలు, ప్రీబయోటిక్, ప్రోబయోటిక్ రెసిపీలు, మైక్రోబ్ ఎస్కేప్ రూమ్ వంటి కార్యక్రమాలు నిర్వహించారు. విజేతలకు రూ. 1000, రూ. 800, రూ. 500 నగదు బహుమతులు అందజేశారు. అతిథుల సన్మానంతో పాటు, మైక్రోబయాలజీ గార్డెన్‌లో మొక్కల నాటకం (గ్రీన్ సినర్జీ) నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణలో సూక్ష్మజీవాల పాత్రపై అవగాహన కల్పించగలిగారు.




# తెలంగాణ సాయుధ పోరాటానికి వారసులు కమ్యూనిస్టులే

**చరిత్రను వక్రీభవిస్తే ఊరుకోం సి.పి.ఎం జిల్లా కార్యదర్శి గాదె ప్రభాకర్ రెడ్డి**

**జై భీమ్ న్యూస్ హన్మకొండ**

ఈరోజు భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సి.పి.ఎం హనుమకొండ సౌత్ మండల ఆధ్వర్యంలో కాళోజీ సెంటర్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు తెలంగాణ అమరవీరుల ర్యాలీ జరిగింది. ఈ యొక్క ర్యాలీ అనంతరం ఆలకుంట యాకయ్య అధ్యక్షతన సభ జరిగింది ఈ యొక్క సభను ఉద్దేశించి ప్రభాకర్ రెడ్డి గారు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు జరిపే అర్హత అమరవీరుల వారసత్వ చరిత్రని మాట్లాడే హక్కు కమ్యూనిస్టులకు మాత్రమే ఉందని ఆయన అన్నారు ఎందుకంటే ఆ రోజు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం జరగడానికి ముందు ఉన్న పరిస్థితులు ప్రజల జీవన విధానంలో దుర్భరమైన జీవితాలని అనుభవించారని భూమి కోసం భుక్తి కోసం వెట్టి సాకిరి విముక్తి కోసం కులం పేరిట శిస్తు పేరిట రజాకారుల దౌర్జన్యాలు నిజాం ప్రభుత్వ ఆగడాలని తెలంగాణ ప్రజలు చూసి చూసి విసుగెత్తి ఆరోజు జరిగిన ఆంధ్ర మహాసభకు ముందు తర్వాత ప్రజల్లో వచ్చిన చైతన్యవంతమైన మార్పు కి నాయకత్వం వహించింది కమ్యూనిస్టులే అందువల్లే తెలంగాణ సాయుధ పోరాటం విజయవంతమై 10 లక్షల ఎకరాలని పంచిన చరిత్ర గ్రామాలలో పెట్టి చాకిరిని విముక్తి చేసిన చరిత్ర కూడా కమ్యూనిస్టులది అనే ఆయన అన్నారు. కానీ ఇప్పుడున్న కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వంతో పాటు మేమంటే మేమంటే మేము అని తెలంగాణ పోరాటం చరిత్ర తెలియని వారందరూ మాట్లాడుతున్నారు. వారికి మాట్లాడే నైతిక హక్కు కూడా లేదు అని ఆయన విమర్శించారు ఇప్పటికైనా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారసత్వాన్ని పుణికి కిపుచ్చుకొని భూ పోరాటాలను కొనసాగిస్తున్నది కూడా కమ్యూనిస్టులు అని ఆయన డిమాండ్ చేశారు. సి.పి.ఎం జిల్లా కమిటీ




సభ్యులు మంద సంపత్ మాట్లాడుతూ బ్రిటిష్ ఇండియాలోని అనేక సంస్థానాలలో హైదరాబాదు ఒకటి ఆయన దేశంలో అతిపెద్ద సంస్థానం ఇదే మొగల్ చక్రవర్తి షాజహాన్ చేత దక్కన్ సుబేదారి అని నియమించబడిన నిజాముల్క్ కమురుద్దీన్ 1724లో స్వతంత్రం ప్రకటించుకున్నాడు అదే హైదరాబాద్ సంస్థానంగా ఏర్పడింది బ్రిటిష్ వారి ప్రాబల్యం దేశంలో రోజురోజుకు పెరుగుతున్న అనేక సంస్థానాల బ్రిటిష్ వారి ఆధీనంలోకి వెళుతున్నాయి ఆ దశలో నిజాం బ్రిటిష్ వారితో అంగీకారానికి వచ్చి మహారాష్ట్రలోని బేరార్, కోస్తా రాయలసీమ జిల్లాలు బ్రిటిష్ వారికి అప్పగించాడు. లిఆ తరువాత ప్రస్తుత తెలంగాణ జిల్లాలు ఐదు మహారాష్ట్ర జిల్లాలు మూడు కర్ణాటక జిల్లాలతో కలుపుకొని 83 వేల చదరపు మహిళ విస్తీర్ణం హైదరాబాద్ సంస్థానంగా ఏర్పడింది 1951 నాటికి తెలంగాణ ప్రాంతపు జనాభా సుమారు ఒక కోటి 20 లక్షలు తెలంగాణను మూడు శుభాలుగా విభజించి నిజాంపాలించేవాడు శుభాకొక సుబేదారి గవర్నర్ ఉండేవాడు జిల్లాకు తాలూకాదార్లు, తాలూకాలకు, తాసిల్దారులు, అధికారులకు ఉండేవారు. తెలంగాణ పరిధిలో పదివేల గ్రామాలు సుమారు 2600 జాగిర్దారులు ఉండేవి నిజాం రాచరిక ప్రభుత్వంలో పరిపాలన నిర్వహించడానికి ఒక లెజిస్టేట్స్ సభ ఉండేది అందులో జాగిర్దారుల ,ప్రతినిధులు, ఇద్దరు ఫస్ట్ గ్రేడ్ పీడర్ల , చే ఎన్నికైన ప్రతినిధి ఇద్దరు ఉండేవారు. ఎప్పటికప్పుడు నిర్ణయాలు చేయడానికి ఎక్స్యూజిటీ కౌన్సిలింగ్ క్యాబినెట్ దీనికి నాయకత్వం ప్రధాన మంత్రి నాయకత్వం ప్రధానమంత్రి గా ఉండి అందరిని నియమించేది రాజే... కె మంత్రులకి గాని అధికారులకు గాని ఉన్న అధికారులు పరిమితం అవి నామ మాత్రమే అయినవి కనీసం తెలంగాణ ప్రజలు మాట్లాడడానికి స్వేచ్ఛ, చదువుకోడానికి స్వేచ్ఛ, తను స్వేచ్ఛగా తిరగడానికి, దళితులకి దూరంగా ఉండే పనులు ఫైల్ తపాలా,మోపిస్తూ, కనీసం తాకనిచ్చే పరిస్థితులు లేకపోలేదు ఎస్సీలని, ఎస్సీలని, రజక, వడ్రంగి, కమ్మర్లు, వ్యవసాయ పనిముట్లు చేపించుకునే పరిస్థితులు అలాగే గౌడ గొల్ల లాంటి కులవృత్తులని తన సొంత ఇంటికే పరిమితం చేసి గడీల నుంచి పరిపాలన చేసి వెట్టి సాకిరిని అతి క్రూరంక్షంగా దుర్మార్గంగా పరిపాలన కొనసాగించేవారు. ఈ యొక్క పరిపాలనకి తెలంగాణ ప్రజల అగ్ర ఆవేశాలకి వెలివెచ్చిన పరిస్థితులలో అనేక సందర్భాలలో సంవత్సరాల తరబడి జరిగిన పోరాటం తెలంగాణ సాయుధ పోరాటం హైదరాబాద్ ఆస్థానం భారతదేశంలోని యూనియన్ లో వినీలమనింది. ఇలాంటి చరిత్రని వక్రీభవిస్తూ మీమంటే మీ తప్పుడు చరిత్రని రాబోయే తరాలకి సినిమాల ద్వారా, తప్పుడు చరిత్రనిఅందిస్తున్న వారిని ఎలా తెలంగాణ వారసులుగా స్వీకరిస్తారని వారన్నారు. వారి యొక్క ఆశయ సాధన కోసం నిరంతరం వారు చేసిన రైతాంగ సాయుధ పోరాటంలో భూ పంపిణీ వారసత్వాన్ని పునికి పుచ్చుకొని జిల్లాలోని ఇండ్ల స్థలాల పోరాటాన్ని ఉధృతం చేస్తామని అప్పుడు మాత్రమే వారి యొక్క ఆశయ సాధనని ముందుకు సాగించిన వాళ్ళు అమ్ముతామని ఆయన కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో మండల నాయకులు నోముల కిషోర్, ఆలకుంట మల్లయ్య, బొల్లారం సంపత్, శాఖ కార్యదర్శిలు నేత గాని భారతి, పళ్ళ కొండ శ్రీకాంత్, రేణు కుంట్ల ప్రవళిక, మద్రి లక్ష్మి ,అయిత మారుతి, జగనాల ఉప్పలయ్య చేపూరి సంపత్ ,యేసు, శ్రీరామ వెంకన్న, రాధిక, కవిత, రేణుక, వెంకన్న తదితరులు పార్టీ సభ్యులు ప్రజలు సుమారుగా 150 మంది పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి నరేంద్రమోదీ 75వ పుట్టినరోజు సందర్భంగా మహదేవపుర నియోజకవర్గంలో సేవా కార్యక్రమాలు

**బెంగళూరు జై భీమ్ న్యూస్ :**

కర్ణాటక రాష్ట్రం బెంగళూరు నగరంలోని మహదేవపుర నియోజకవర్గంలో మన దేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీ 75వ పుట్టినరోజు భాగంగా, మహదేవపుర నియోజకవర్గంలో 224 గొప్ప సేవా కార్యక్రమాలు నిర్వహించామని బిజెపి మాజీ మంత్రి, మహదేవపుర టాస్క్ ఫోర్స్ చైర్మన్ అరవింద్ లింబావలి అన్నారు. ప్రజాదరణ పొందిన ప్రధానమంత్రి మోదీ కోరిక మేరకు, నియోజకవర్గంలోని ప్రజా ప్రదేశాలు, పాఠశాలలు, చెరువులు శుభ్రపరచడం, ఆలయ ప్రాంగణాలు, ప్రభుత్వ ఆసుపత్రులు, గోశాలలు, బస్ స్టాప్‌లు మరియు గోశాలలలో శుభ్రపరిచే పనులు జరిగాయి. అదనంగా, గోశాలలలోని ఆవులకు మేత పంపిణీ, పాఠశాల పిల్లలకు బ్యాగులు మరియు విద్యా సామగ్రి పంపిణీ, అనాథ శరణాలయాలు మరియు వృద్ధాశ్రమాలలో ఆహారం మరియు కిరాణా కిట్ల పంపిణీ, బిబిఎంపి పౌర కార్మికులకు బట్టలు పంపిణీ, రోగులకు పండ్లు మరియు కూరగాయల పంపిణీ మరియు మొక్కలు నాటడం వంటి అనేక ప్రసిద్ధ కార్యక్రమాలు జరిగాయి. ప్రతి సంవత్సరం, ప్రధానమంత్రి పుట్టినరోజులో భాగంగా, ఆయన వయస్సు ప్రకారం సమాన సంఖ్యలో సేవా కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈసారి, 75వ అమృత మహోత్సవం సందర్భంగా, దేశవ్యాప్తంగా సేవా పక్షోత్సవాలు అక్టోబర్ 2 వరకు ప్రారంభమయ్యాయి మరియు దానిలో భాగంగా, మహదేవపుర నియోజకవర్గంలో 224 సేవా మహోత్సవాలు జరిగాయి. మాజీ మంత్రి అరవింద్ లింబావలి మరియు ఎమ్మెల్యే మంజుల అరవింద్ లింబావలి మార్గదర్శకత్వంలో, నగర మండల అధ్యక్షుడు ఎన్.ఆర్. శ్రీధర్ రెడ్డి మరియు రూరల్ మండల అధ్యక్షుడు హెచ్.ఎస్. పిల్లప్ప భాగస్వామ్యంతో, ఈ సేవా మహోత్సవాలు విజయవంతంగా జరిగాయి.








నియోజకవర్గం అంతటా జరిగిన కార్యక్రమాలలో సుమారు 12,000 మందికి పైగా పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.


# సూపర్ ఫోర్‌లో పాకిస్థాన్..

ఆసియా కప్ 2025లో పాకిస్థాన్ సూపర్ ఫోర్ దశకు చేరుకుంది. అయితే, ఈ విజయం వారికి అంత సులువుగా దక్కలేదు. ఆతిథ్య యూఏఈ జట్టుతో బుధవారం జరిగిన మ్యాచ్‌లో చెమటోడ్చి గెలవాల్సి వచ్చింది. దుబాయ్ అంతర్జాతీయ స్టేడియంలో జరిగిన ఈ పోరులో పాకిస్థాన్ 41 పరుగుల తేడాతో విజయం సాధించింది. బ్యాటింగ్‌లో ఫకర్ జమాన్, ఆ తర్వాత ఆల్‌రౌండ్ ప్రదర్శనతో షాహీన్ షా అఫ్రిది పాక్ విజయంలో కీలక పాత్ర పోషించారు. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన పాకిస్థాన్‌కు ఆరంభంలోనే గట్టి ఎదురుదెబ్బ తగిలింది. యూఏఈ బౌలర్ జునైద్ సిద్ధిఖీ నిప్పులు చెరిగే బంతులతో పాక్ టాప్ ఆర్డర్‌ను కుప్పకూల్చాడు. దీంతో మూడు ఓవర్లలోనే పాకిస్థాన్ కీలక వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఈ క్లిష్ట పరిస్థితుల్లో వన్‌డౌన్‌లో వచ్చిన ఫకర్ జమాన్ అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. దూకుడుతో పాటు సంయమనం ప్రదర్శిస్తూ కేవలం 36 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్సర్లతో 50 పరుగులు చేసి జట్టును ఆదుకున్నాడు. కెప్టెన్ సల్మాన్ అలీ అఘా (20)తో కలిసి మూడో వికెట్‌కు 61 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పాడు. అయితే, కెప్టెన్ ఔటైన తర్వాత పాక్ మళ్లీ తడబడింది. మిడిల్ ఆర్డర్ పూర్తిగా విఫలమైంది. యూఏఈ బౌలర్లు జునైద్ సిద్ధిఖీ (4/18), సిమ్రన్‌జీత్ సింగ్ (3/26) ధాటికి పాక్ బ్యాటర్లు పెవిలియన్‌కు క్యూ కట్టారు. అయితే, చివర్లో షాహీన్ షా అఫ్రిది మెరుపులు మెరిపించడంతో పాకిస్థాన్ గౌరవప్రదమైన స్కోరు చేయగలిగింది. కేవలం 14 బంతుల్లో 2 సిక్సర్లు, ఒక ఫోర్‌తో అజేయంగా 29 పరుగులు చేయడంతో పాకిస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 146 పరుగులు చేసింది. 147 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన యూఏఈ.. పాక్ బౌలర్ల క్రమశిక్షణాయుతమైన బౌలింగ్ ముందు నిలవలేకపోయింది. ఆరంభంలో కాస్త నిలకడగా ఆడినా, ఆ తర్వాత పేకమేడలా కుప్పకూలింది. చివరి ఏడు వికెట్లను కేవలం 20 పరుగుల తేడాతో కోల్పోయి దారుణంగా ఓటమి పాలైంది. షాహీన్ అఫ్రిది బంతితోనూ రాణించగా, అబ్రార్ అహ్మద్, హరీస్ రవూఫ్ చెరో రెండు వికెట్లు పడగొట్టారు. దీంతో యూఏఈ 17.4 ఓవర్లలో 105 పరుగులకే ఆలౌట్ అయింది. ఈ విజయంతో గ్రూప్-ఏ నుంచి భారత్‌తో పాటు పాకిస్థాన్ కూడా సూపర్ ఫోర్‌కు అర్హత సాధించింది.


జై భీమ్
POWER OF PEOPLE

# బాలీవుడ్ భామలు .. హిట్టు చూస్తే ఒట్టు !





ఒకప్పుడు టాలీవుడ్ తెరపై బాలీవుడ్ భామల జోరు ఎక్కువగా ఉండేది. అప్పట్లో తమిళ .. మలయాళ సినిమాల నుంచి వచ్చిన బ్యూటీలు చాలా తక్కువ. ఆ తరువాత కాలంలో బాలీవుడ్ కథానాయికలు తెలుగు వైపు చూడలేదు .. పెద్దగా పట్టించుకోలేదు. ఈ సమయంలోనే కోలీవుడ్ నుంచి, మల్లూ ఉడ్ నుంచి .. కొన్నాళ్లుగా కన్నడ నుంచి కథానాయికలు కదిలి రావడం మొదలైంది. మొత్తానికి తెలుగు తెరపై తెలుగు హీరోయిన్స్ కాకుండా మిగతా నాయికలు అందాల సందడి చేయడం మొదలుపెట్టారు. ఈ సమయంలోనే టాలీవుడ్ పాన్ ఇండియా దిశగా కదలడం మొదలైంది. 'బాహుబలి' సినిమాతో తెలుగు సినిమా ప్రపంచపటాన్ని ఆక్రమించింది. ఇక అప్పటి నుంచి టాలీవుడ్ నుంచి పాన్ ఇండియా సినిమాలు ప్రవహిస్తున్నాయి. ఒక్క తెలుగు సినిమాలో చేసినా అన్ని భాషల్లోని ఆడియన్స్ కి చేరువ కావొచ్చనే ఉద్దేశంతో, బాలీవుడ్ భామలు ఉత్సాహాన్ని చూపించడం మొదలుపెట్టారు. అందిరికీ తెలిసిన హీరోయిన్ అయితే బాగుంటుందనే ఉద్దేశంతో, మేకర్స్ కూడా వాళ్లను తీసుకోవడానికి ఆసక్తిని కనబరుస్తూ వెళ్లారు. అయితే అలా ఈ మధ్య కాలంలో టాలీవుడ్ కి వచ్చిన బాలీవుడ్ భామలలో, ఒక్క అలియా భట్ కి మినహా ఎవరికి హిట్ పడకపోవడం ఆశ్చర్యమే. రాజమౌళి పుణ్యమా అని ఆమెకి మాత్రమే బ్లాక్ బస్టర్ దక్కింది. మిగతావాళ్లకి భారీ నిరాశనే ఎదురైంది. పైగా అవన్నీ కూడా పెద్ద బ్యానర్లలో .. పెద్ద హీరోల కాంబినేషన్లో .. వందల కోట్ల బడ్జెట్ లో వచ్చిన సినిమాలు కావడమే విశేషం. 'సాహో'తో ఎంట్రీ ఇచ్చిన శ్రద్ధా కపూర్ కీ, 'ఆది పురుష్'తో అడుగుపెట్టిన కృతి సనన్ కీ .. 'కల్కి'తో పలకరించిన దీపికా పదుకొనేకి భారీ నిరాశ తప్పలేదు. ఇక పూరి జగన్నాథ్ – విజయ్ దేవరకొండ కాంబినేషన్ కూడా సాధారణమైనదేం కాదు. అందువల్లనే అనన్య పాండే 'లైగర్' సినిమాతో టాలీవుడ్లో దిగిపోయింది. అయితే ఈ సినిమా ఫలితం కారణంగా ఆమె చాలా డీలాపడిపోయింది. ఇక ఆచి తూచి చాలా కాలం వెయిట్ చేసి మరీ, 'దేవర' సినిమాతో టాలీవుడ్ కి జాన్వీ కపూర్ పరిచయమైంది. అయితే ఆ సినిమా ఆశించినస్థాయి విజయాన్ని అందుకోకపోవడం వలన, ఆమె తేరుకోవడానికి కొంత సమయం పట్టింది. ఇక చరణ్ తో రెండో సినిమాగా 'గేమ్ ఛేంజర్' చేసిన కియారా అద్వానీకి, ఈ సారి కూడా ఫ్లాప్ తప్పలేదు. ఇదంతా చూస్తుంటే, బాలీవుడ్ భామలకు తెలుగు వైపు నుంచి పాన్ ఇండియా సినిమాలు కలిసిరావడం లేదేమో అనిపించడం లేదూ!



# ప్రధాని మోదీకి టాలీవుడ్ అగ్ర హీరోల బర్త్ డే విషెస్







ప్రధాని నరేంద్ర మోదీ 75వ పుట్టినరోజు సందర్భంగా టాలీవుడ్ అగ్ర నటులు చిరంజీవి, నాగార్జున, విజయ్ దేవరకొండ సోషల్ మీడియా వేదికగా ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రధాని ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షిస్తూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. ముఖ్యంగా నటుడు నాగార్జున ప్రధానితో తనకున్న పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ ఒక ప్రత్యేక వీడియో సందేశాన్ని పంచుకున్నారు. మెగాస్టార్ చిరంజీవి 'ఎక్స్' (ట్విట్టర్) ద్వారా ప్రధానికి శుభాకాంక్షలు తెలిపారు. "భారతదేశాన్ని ప్రగతి, కీర్తి పథంలో మరింత ఉన్నత శిఖరాలకు నడిపించేందుకు మీకు మంచి ఆరోగ్యం, శక్తి, వివేకం లభించాలని కోరుకుంటున్నాను" అని తన పోస్ట్‌లో పేర్కొన్నారు. యువ హీరో విజయ్ దేవరకొండ సైతం ప్రధానిని ప్రశంసిస్తూ పోస్ట్ పెట్టారు. "ఆయన ఎప్పుడూ శక్తితో, ఒక లక్ష్యంతో ఉండే ఒక పవర్‌హౌస్ లాంటి వ్యక్తి. మీరు మరెన్నో సంవత్సరాలు ఆరోగ్యంగా, ఉత్సాహంగా ఉండాలి సార్. మీకు నా అభినందనలు" అని విజయ్ రాసుకొచ్చారు. మరోవైపు, ప్రముఖ నటుడు అక్కినేని నాగార్జున 'మైమోదీస్టోరీ' హ్యాష్‌ట్యాగ్‌తో ఒక ప్రత్యేక వీడియోను పంచుకున్నారు. 2014లో గాంధీనగర్‌లో ప్రధానితో జరిగిన తన తొలి సమావేశాన్ని ఆయన గుర్తుచేసుకున్నారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా మోదీ చేసిన అభివృద్ధి పనులకు తాను ఎప్పటినుంచో అభిమానినని నాగార్జున తెలిపారు. ఆ సమావేశంలో మోదీ తనకు జీవితానికి సరిపడా పాఠాలు నేర్పారని అన్నారు. "వినయం, సానుభూతి మానవులకు చాలా అవసరం అని ఆయన నాకు చెప్పారు. ఆ మీటింగ్ నుంచి నేను నేర్చుకున్న ముఖ్యమైన విషయం అదే" అని నాగార్జున వివరించారు. అంతేకాకుండా, తన తండ్రి, దివంగత నటుడు అక్కినేని నాగేశ్వరరావును ప్రధాని మోదీ తన 'మన్ కీ బాత్' కార్యక్రమంలో "భారత సినిమా దిగ్గజాలలో ఒకరు" అని ప్రస్తావించడం వల్లే ఆ భేటీ జరిగిందని నాగార్జున తెలిపారు. దేశాన్ని ఉన్నత స్థానంలో నిలబెట్టేందుకు మోదీ తన వ్యక్తిగత జీవితంలో ఎన్నో త్యాగాలు చేశారని కొనియాడుతూ ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

# స్టార్ హీరోల కొడుకులే కాదు..

### ఎవరైనా హీరో కావచ్చు: మంచు మనోజ్

చిత్ర పరిశ్రమలో హీరోగా నిలదొక్కుకోవాలంటే కేవలం స్టార్ల కొడుకులే కావాల్సిన అవసరం లేదని, అద్భుతమైన ప్రతిభ, కష్టపడే తపన ఉంటే ఎవరైనా విజయం సాధించవచ్చని నటుడు మంచు మనోజ్ అన్నారు. ఇటీవల ఆయన కీలక పాత్రలో నటించిన 'మిరాయ్' చిత్రం మంచి విజయం సాధించిన సందర్భంగా ఏర్పాటు చేసిన సక్సెస్ మీట్‌లో ఆయన ఈ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఇటీవలి విజయాల గురించి మనోజ్ మాట్లాడుతూ, "యూట్యూబర్ మౌళి 'లిటిల్ హార్ట్స్' సినిమాతో బ్లాక్‌బస్టర్ కొట్టాడు. మోహన్ బాబు కొడుకు, చిరంజీవి కొడుకే కాదు, ఎవరైనా హీరో అవ్వొచ్చని మౌళి నిరూపించాడు" అని ప్రశంసించారు. అంతేకాకుండా, "మౌళి.. నీకు మాట ఇస్తున్నా, నీ సినిమాలో ఎప్పుడైనా విలన్ పాత్ర ఉంటే నేను తప్పకుండా చేస్తాను" అంటూ ఆఫర్ ఇచ్చారు. 'మిరాయ్' సినిమా విజయం పట్ల మనోజ్ భావోద్వేగానికి గురయ్యారు. "ఈ సినిమా చూశాక మా అమ్మ నన్ను హత్తుకుని ఎమోషనల్ అయ్యింది. నా బిడ్డ మహావీర్ లామా పాత్రలో అదరగొట్టాడని ఆమె అనడం నాకు లభించిన అతిపెద్ద ప్రశంస. అభిమానులు నా విజయాన్ని ఎంతగానో కోరుకున్నారు. వారి రుణం ఎన్ని జన్మలెత్తినా తీర్చుకోలేను" అని తెలిపారు. మంచి కంటెంట్‌తో వస్తే థియేటర్లకు జనాలు రారనే దాంట్లో నిజం లేదని, తెలుగు ప్రేక్షకులు మంచి సినిమాను ఎప్పుడూ ఆదరిస్తారని ఈ విజయం మరోసారి నిరూపించిందన్నారు. ఇక రాబోయే సినిమాలపై కూడా మనోజ్ ధీమా వ్యక్తం చేశారు. తన సోదరి నటించిన 'దక్ష' సినిమా విజయం సాధించాలని ఆకాంక్షించారు. "ఆ తర్వాత నా అన్నయ్య పవర్‌స్టార్ పవన్ కల్యాణ్ 'ఓజీ' వస్తోంది. రాసిపెట్టుకోండి, ఆ సినిమా సరికొత్త రికార్డులు సృష్టిస్తుంది" అని జోస్యం చెప్పారు. ఇక బ్రిటిష్ కాలం నాటి యాక్షన్ కథతో తాను చేస్తున్న 'డేవిడ్ రెడ్డి' అనే సినిమాతో పాటు, 'అబ్రహం లింకన్', 'రక్షక్' వంటి చిత్రాలు చేయనున్నట్లు తన భవిష్యత్ ప్రాజెక్టుల గురించి వెల్లడించారు.



## బ్లాక్ బస్టర్ తరువాత కనిపించని బ్లాక్ బ్యూటీ!

హీరోయిన్ అంటే గ్లామరస్ గానే ఉండాలి .. పాటలకి ముందే రావాలి .. పాటల్లో మాత్రమే కనిపించాలి అనే రోజులు పోయాయి. ఇప్పుడు చాలామంది హీరోయిన్స్ నటన ప్రధానమైన పాత్రలను మాత్రమే ఒప్పుకుంటూ వెళుతున్నారు. అలాంటి హీరోయిన్స్ లో సాయిపల్లవి .. నిత్యామీనన్ .. ఆ తరువాత స్థానంలో ఐశ్వర్య రాజేశ్ కనిపిస్తుంది. కోలీవుడ్ ప్రేక్షకుల హృదయాలను కొల్లగొడుతూ, తెలుగు తెరపై చోటు సంపాదించుకున్న కథానాయిక ఆమె. ఐశ్వర్య రాజేశ్ గతంలో కొన్ని తెలుగు సినిమాలు చేసింది. అయితే తెలుగులో ఆమె నేరుగా చేసిన సినిమాలకంటే కూడా, తమిళం నుంచి ఓటీటీకి వచ్చిన అనువాదాలు ఇక్కడి ప్రేక్షకులకు మరింత చేరువ చేశాయి. ఆ జాబితాలో డ్రైవర్ జమున .. గ్రేట్ ఇండియన్ కిచెన్ .. సొపన సుందరి .. ఫర్హానా వంటి సినిమాలు కనిపిస్తాయి. ఈ సినిమాలలోని ఆమె నటనకు ప్రేక్షకులు ఫిదా అయ్యారు. ఆమె అభిమానులుగా మారిపోయారు. అలాంటి ఐశ్వర్య రాజేశ్ కి ఈ ఏడాది ఆరంభంలోనే 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో బ్లాక్ బస్టర్ పడింది. ఈ సినిమాలో ఆమె పాత్రకి కూడా మంచి పేరు వచ్చింది. ఈ సినిమా తరువాత ఐశ్వర్య రాజేశ్ ఇక్కడ వరుస సినిమాలు చేసుకుంటూ వెళ్లడం ఖాయమని అంతా అనుకున్నారు. కానీ అలాంటి వాతావరణమేమీ కనిపించడం లేదు. కన్నడ ఇండస్ట్రీలోకి అడుగుపెడుతుండటం .. తమిళంలో బిజీగా ఉండటమే అందుకు కారణమా? లేదంటే సరైన కథలు రాకపోవడమా? అనేదే ఆమె అభిమానులకు అర్థం కావడం లేదు.